


www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

మంగళవారం 09 ఏప్రిల్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 18 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## పక్షులు అంతరించిపోతున్నాయి

- వాతావరణం, జీవావరణం మధ్య సమతుల్యత పాటించాలి
- వాతావరణ మార్పులపై సుప్రీంకోర్టు ఆదేశం



➤ మిగతా 2వ పేజిలో..

## కొడంగల్‌పై
### నన్ను కిందపడేయాలని చూస్తున్నారు
# కుట్రలు జరుగుతున్నాయి

- కొడంగల్‌కు ఎవరూ చేయని అభివృద్ధి చేశా
- 4 వేల కోట్ల రూపాయలతో ప్రాజెక్టును తీసుకొచ్చా
- కొడంగల్ ను అభివృద్ధి చేయనీయొద్దని డీకే అరుణ కుట్ర
- అసలు కాంగ్రెస్ పార్టీని ఎందుకు ఓడించాలి?
- ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకా?
- రూ.500 లకే గ్యాస్ సిలిండర్ ఇచ్చినందుకా?
- 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నందుకా?
- ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నందుకా?

సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

- మండలాల వారీగా కాంగ్రెస్ నేతలతో సీఎం సమీక్ష
- భారీ మెజార్టీయే లక్ష్యంగా దిశానిర్దేశం

హైదరాబాద్,ఏప్రిల్8 (అక్షరం న్యూస్)

కొడంగల్‌లో తనని కింద పడేయాలని కొన్ని శక్తులు కుట్రలు పన్నుతున్నాయని.. 75 ఏళ్లలో కొడంగల్‌కు ఎవరూ చేయని అభివృద్ధి చేశానన్నారు సీఎం రేవంత్ రెడ్డి. కొడంగల్ పర్యటనలో ఉన్న ఆయన సోమవారం సాయంత్రం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. కొడంగల్‌కు తాను మెడికల్ కాలేజ్, ఇంజనీరింగ్ కాలేజ్, వెటర్నరీ కాలేజ్ తీసుకొచ్చానని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కరువు ప్రాంతంగా ఉన్న కొడంగల్ ప్రాంతాన్ని 4 వేల కోట్ల రూపాయలతో నారాయణపేట్- కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టును తీసుకొచ్చానని తెలిపారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకొచ్చారా అని బీజేపీ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణను సీఎం ప్రశ్నించారు. కొడంగల్ ను అభివృద్ధి చేయనీయొద్దని డీకే అరుణ కుట్ర చేస్తున్నారన్నారు."అసలు కాంగ్రెస్ పార్టీని ఎందుకు ఓడించాలి. ఆడబిడ్డలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకా? రూ.500 లకే గ్యాస్ సిలిండర్ ఇచ్చినందుకా? 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నందుకా? ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నందుకా?" అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. పదేండ్లల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం కొడంగల్ లో ఏ ఒక్కరికైనా డబుల్ బెడ్రూం ఇచ్చిందా అని సీఎం ప్రశ్నించారు.



➤ మిగతా 2వ పేజిలో..

## సిఎం రేవంత్‌కు తప్పిన ముప్పు

- కాన్వాయ్‌లో పేలిన టైరు

హైదరాబాద్,ఏప్రిల్8((అక్షరం న్యూస్)

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రమాదం తప్పింది. రేవంత్ కాన్వాయ్‌లోని ల్యాండ్ క్రూజర్ కారు టైర్ పంక్చర్ అయి ఒక్కసారిగా పేలింది. ➤2వ పేజిలో..

## కెసిఆర్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారం

- 13 నుంచి జిల్లాల్లో బస్సుయాత్ర
- చేవెళ్ల నుంచి ప్రచారం ప్రారంభం



హైదరాబాద్,ఏప్రిల్9( (అక్షరం న్యూస్)

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బస్సు యాత్రకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 13 నుంచి ఆయన ప్రజల్లోకి రానున్నారు. ఆ రోజు చేవెళ్ల బహిరంగ సభలో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. బహిరంగ సభల కంటే బస్సు యాత్రల వైపే గులాబీ బాస్ మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ప్రతి పార్లమెంట్ పరిధిలోని ప్రతి నియోజకవర్గానికి బస్సు యాత్ర చేస్తూ ఎన్నికల ప్రచారంలో కేసీఆర్ పాల్గొననున్నట్లు సమాచారం. చేవెళ్ల పార్లమెంట్ స్థానం నుంచే బస్సు యాత్ర ప్రారంభించనున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఈ నెల 13న కేసీఆర్ చేవెళ్లలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఎండిన పంటలను పరిశీలించాలని కేసీఆర్ ఇటీవల పొలంబాట పట్టారు. అందులో భాగంగా ఈ నెల 5న కరీంనగర్ జిల్లాలో పర్యటించారు. పలు నియోజకవర్గాల్లో ఎండిన పంటలు పరిశీలించి రైతులతో నేరుగా మాట్లాడారు. రైతులు ధైర్యంగా ఉండాలని.. బీఆర్ఎస్ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## రేవంత్ ఇంటి సమీపంలోనే డెన్

- ఎమ్మెల్సీ నవీన్ రావు ఇంటినుంచే ఆపరేషన్
- ఫోన్ ట్యాపింగ్ లో సంచలన విషయాలు

హైదరాబాద్,ఏప్రిల్9( (అక్షరం న్యూస్)

రాష్ట్రంలోనే సంచలనం కలిగించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. విచారణలో లోతుగా వెళ్లే కొద్దీ సంచలన విషయాలు బయటకొస్తున్నాయి. జూబ్లీహిల్స్ లోని సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి సమీపంలోని ఓ గెస్ట్ హౌస్ లో సోమవారం ఉదయం పోలీసులు

➤ మిగతా 2వ పేజిలో..



## చిత్తూరులో వేడెక్కుతున్న రాజకీయం

- పెద్దిరెడ్డికి చెక్ పెడుతున్న మాజీ సిఎం
- వాడీవేడి విమర్శలతో జోరుగా ప్రచారం

➤ మిగతా 2వ పేజిలో..

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో షాక్

- మధ్యంతర బెయిల్ తిరస్కరించిన కోర్టు

న్యూఢిల్లీ,ఏప్రిల్9 అక్షరం న్యూస్)

ఢిల్లీ లిక్కర్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో షాక్ తగిలింది. తనకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను రౌస్ అవెన్యూ తిరస్కరించింది. బెయిల్ ఇచ్చేందుకు నిరాకరిస్తూ పిటిషన్ ను కొట్టేసింది. చిన్న కుమారుడికి పరీక్షలు ఉన్నందున ఈ నెల 16 వరకూ మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఏప్రిల్ 4న తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా, బెయిల్ పిటిషన్ కొట్టేస్తున్నట్లు తీర్పు ఇచ్చింది. సీబీఐ స్పెషల్ కోర్ట్ జడ్జి కావేరి భవేజా కవితకు బెయిల్ నిరాకరిస్తూ తీర్పును వెలువరించారు. ఏప్రిల్ 4న కవిత బెయిల్ పిటిషన్‌పై రౌస్ అవెన్యూ కోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. పీఎంఎల్ఏ సెక్షన్ 45 ప్రకారం.. మహిళగా, ఎమ్మెల్సీగా ఉన్నందున.. ముఖ్యంగా తన చిన్న కుమారుడుకి 11వ తరగతి పరీక్షలు ఉన్నందున ఏప్రిల్ 16 వరకూ మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత కోరారు. ఈ మధ్యంతర బెయిల్‌ను ఈడీ వ్యతిరేకించింది. అయితే కవిత చిన్నకొడుకు ఒంటరిగా ఏం లేదు. 22 ఏళ్ల సోదరుడు, ఇతర కుటుంబ సభ్యులు తోడుగా ఉన్నాడు. కవితను ఆమె ముగ్గురు సిస్టర్స్ ములాఖత్ అయ్యారు. అబ్బాయి చూసుకోవాడానికి కుటుంబ సభ్యులు ఉన్నారు. పరీక్షలు ఉన్నాయని మధ్యంతర బెయిల్ అడుగుతున్నారు, కానీ పరీక్షల్లో కొన్ని ఇప్పటికే అయిపోయాయి. కవిత కుమారుడికి ఎగ్జామ్ యాం÷-జగ్జైటీ ఉందని చెప్పడానికి ఎటువంటి ఆధారాలు ఇవ్వలేదు అని ఈడీ తరపు న్యాయవాది తెలిపారు. కవితకు వ్యతిరేకంగా ఆధారాలు ఉన్నాయి. లిక్కర్ కేసు ఎ÷-లాన్ చేసింది కవిత.



➤ మిగతా 2వ పేజిలో..

## వలంటీర్ల పునరుద్ధరణపైనే తొలిసంతకం



- మోసం చేసే నాయకులను నమ్మకండి
- అబద్దాలతో వస్తున్న చంద్రబాబు కూటమి
- చంద్రబాబుకు ఓటేసి మోసపోవద్దు
- ప్రకాశం జిల్లా సిద్ధం సభలో సిఎం జగన్

➤ మిగతా 2వ పేజిలో..

## విపక్షాలను జైల్లో పెట్టడమే మోడీ గ్యారెంటీ

ఎన్నికల ప్రచారంలో మమతా బెనర్జీ చురకలు 2



# కొడంగల్‌పై కుట్రలు జరుగుతున్నాయి

➢ మొదటి పేజి తరువాయి

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మూడు నెలల్లో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని స్పష్టం చేశారు.ఓట్ల కోసం మతాల మధ్య గొడవలు పెట్టాలని కొందరు ప్రయత్నిస్తున్నారని.. పదేండ్లు ప్రధానిగా ఉన్న మోదీ ఈ ప్రాంతానికి ఏం చేశారని ప్రశ్నించారు. పదేండ్లు ప్రధానిగా ఉన్న మోదీ మళ్లీ ఓటేస్తే చంద్రమండలానికి రాజవుతారా అని మండిపడ్డారు."మనల్ని దెబ్బ తీయడానికి పన్నాగాలు పన్నుతున్నారు. ఇది రేవంత్ రెడ్డిని దెబ్బతీయడం కాదు.. కొడంగల్ అభివృద్ధిని దెబ్బతీయడం. నేను ఎక్కడున్నా నా గుండె చప్పుడు కొడంగల్ మాత్రమే. కొడంగల్‌ను దేశంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం. నాతో కొట్లాడే హక్కు మీకుంది. పట్టు పట్టి పని చేయించుకునే అధికారం మీకుంది. రాష్ట్రానికే నాయకత్వం వహించే అవకాశం మనకు సోనియమ్మ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో కొడంగల్ నుంచి 50వేల మెజారిటీ అందించాలి. కొడంగల్ పై జరిగే కుట్రలు, కుతంత్రాలను తిప్పికొట్టాలి." అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్‌ను 14 సీట్లలో గెలిపించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. అందుకు తగ్గట్టుగానే వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా నేతలతో సమావేశాలు నిర్వహిస్తున్న రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గంపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా క్షేత్రస్థాయిలో పార్టీ నేతలకు, శ్రేణులకు కీలక సూచనలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే మహబూబ్‌నగర్ పార్లమెంట్ సీటుపై ప్రత్యేక ఫోకస్ పెట్టారు. తన సొంత నియోజకవర్గం కొడంగల్ మహబూబ్‌నగర్ పరిధిలోనే ఉండటంతో.. కొడంగల్‌లో కాంగ్రెస్‌కు భారీ మెజార్టీ తీసుకురావడంపై దృష్టి సారించారు. సోమవారం (ఏప్రిల్ 8) మండలాలవారీగా కాంగ్రెస్ నేతలతో సమీక్ష నిర్వహిస్తున్నారు. నేతలకు, కార్యకర్తలకు ఎన్నికల్లో అనుచరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు. మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య త్రిముఖ పోటీ నెలకొంది. కాంగ్రెస్ తరపున మాజీ ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి ఎంపీగా పోటీ చేస్తున్నారు. ఇక బీజేపీ తరపున మాజీమంత్రి డీకే అరుణ బరిలో ఉన్నారు. కచ్చితంగా ఈసారి ఎంపీగా గెలవాలని భావిస్తున్న డీకే అరుణ.. ఇందుకోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇక బీఆర్ఎస్ తరపున సిట్టింగ్ ఎంపీ మన్నె శ్రీనివాసరెడ్డి మరోసారి ఆ పార్టీ తరపున పోటీ చేస్తున్నారు. మూడు పార్టీలకు మహబూబ్‌నగర్‌లో పట్టు ఉండటంతో.. ఇక్కడ త్రిముఖ పోటీ ఉండొచ్చనే ప్రచారం సాగుతోంది. ఈ క్రమంలోనే తన సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో కాంగ్రెస్ భారీ మెజార్టీ సాధించడంపై సీఎం రేవంత్ ప్రత్యేక దృష్టి పెట్టారు.

# పక్షులు అంతరించిపోతున్నాయి

- **వాతావరణం, జీవావరణం మధ్య సమతుల్యత పాటించాలి**
- **వాతావరణ మార్పులపై సుప్రీంకోర్టు ఆదేశం**

న్యూఢిల్లీ,ఏప్రిల్8 (అక్షరం న్యూస్)

వాతావరణ మార్పుల హెచ్చరికలను ప్రపంచం గుర్తించింది. 2070 నాటికి 'జీరో ఎమిషన్స్' సాధించాలనే భారత్ అంతర్జాతీయ నిబద్ధతకు మద్దతు లభించింది. ఇదిలా ఉండగా.. వాతావరణం, జీవావరణం మధ్య సమతుల్యతను పాటించాలని సుప్రీంకోర్టు మొదటిసారిగా ఆదేశాలు ఇచ్చింది. బొగ్గు, గ్యాస్ ఆధారిత విద్యుత్ ఉత్పత్తికి మారడం, దాదాపు అంతరించిపోయిన గ్రేట్ ఇండియన్ బస్టర్డ్ పక్షిని రక్షించడం వంటి వాటిని ప్రస్తావిస్తూ సుప్రీంకోర్టు సమతుల్యతను పాటించాలని ఆదేశాలు జారీ చేసింది. గ్రేట్ ఇండియన్ బస్టర్డ్ పక్షిని గోదావన్ అని కూడా పిలుస్తారు, ఇది రాజస్థాన్‌లో కనిపిస్తుంది. 2019 ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను న్యాయమూర్తులు రద్దు చేశారు. ఆ ఉత్తర్వు.. రాజస్థాన్, గుజరాత్‌లలో 90,000 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో విద్యుత్ ప్రసార మార్గాలను నిషేధించింది. సౌర విద్యుత్ ఉత్పత్తిని గణనీయంగా తగ్గిస్తుంది. 2030 నాటికి పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని 450 గిగావాట్లకు పెంచాలనే భారతదేశ లక్ష్యాన్ని ప్రమాదంలో పడేస్తుంది. ఇప్పుడు గ్రేట్ ఇండియన్ బస్టర్డ్ పక్షి యొక్క 13,000 చదరపు కిలోమీటర్ల కోర్ ఆవాసాన్ని మినహాయించి, 77,000 చదరపు కిలోమీటర్లలో విద్యుత్ ప్రసార మార్గాలపై నిషేధాన్ని సుప్రీంకోర్టు ఎత్తివేసింది. ఈ కేసు నిర్ణయాన్ని ఆదివారం అప్‌లోడ్ చేసింది. దీని ప్రకారం, పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిని పెంచడం, పక్షులను రక్షించడం మధ్య సమతుల్యతను సాధించడంపై దృష్టి కేంద్రీకరించబడింది. విద్యుత్ తీగలు ఢీకొని చాలా పక్షులు చనిపోతాయని, అందుకే పర్యావరణవేత్త ఎం.కె. రంజిత్ సింగ్ వాదనల ఆధారంగా హై ఓల్టేజీ వైర్లపై నిషేధం విధించారు.ఈ అంశాన్ని క్షుణ్ణంగా విచారించేందుకు సుప్రీంకోర్టు ధర్మాసనం ఏడుగురు సభ్యులతో కూడిన కొత్త నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ తన నివేదికను జులై 31లోగా ప్రభుత్వం ద్వారా కోర్టుకు సమర్పించనుంది. అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి వాదనలను బెంచ్ అంగీకరిస్తూ.. 'పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించాలనే భారత్ నిబద్ధత, ముఖ్యంగా గుజరాత్, రాజస్థాన్ వంటి ప్రాంతాల్లో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగానే ఉంది. ' ఈ ఆదేశాలు ఇచ్చింది.

# రేవంత్ ఇంటి సమీపంలోనే డెన్

➢ మొదటి పేజి తరువాయి

సోదాలు నిర్వహించారు. ఇది ఓ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ నవీన్ రావుదిగా తెలుస్తోంది. ప్రతిపక్ష నేతల ఫోన్ ట్యాపింగ్ కోసం ఈ గెస్ట్ హౌస్ నే ప్రణీత్ రావు బృందం డెన్ గా మార్చుకుని ఉంటుందని దర్యాప్తు బృందం భావిస్తోంది. సీఎం రేవంత్ ఇంటికి కూతవేటు దూరంలో ఉండడంతోనే తమ పని అక్కడి నుంచే సులువు అవుతుందని ఆ టీం భావించినట్లు చెబుతున్నారు.ఈ గెస్ట్ హౌస్ నుంచే అడిషనల్ ఎస్పీ భుజంగరావు ట్యాపింగ్ ఆపరేషన్ నిర్వహించినట్లు సమాచారం. నిందితులు విచారణలో వెల్లడించిన సమాచారం మేరకే పోలీసులు ఇప్పుడు గెస్ట్ హౌస్ లో సోదాలు నిర్వహించారు. ఫోన్ ట్యాపింగ్ ఆపరేషన్ కు పొలిటికల్ ఇంటెలిజెన్స్ ఆఫీస్ కంటే నవీన్ రావు గెస్ట్ హౌస్ మేలని.. ఇక్కడే మీటింగ్ పెట్టి తతంగం అంతా నడిపినట్లు దర్యాప్తులో నిందితులు వెల్లడించినట్లు తెలుస్తోంది. ఈ కేసుకు సంబంధించి త్వరలో నవీన్ రావును దర్యాప్తు బృందం పిలిచి విచారించనున్నట్లు సమాచారం. అటు, ఈ వ్యవహారం నల్గొండ జిల్లాలో తీవ్ర కలకలం సృష్టిస్తోంది. జిల్లాకు చెందిన ఇద్దరు కానిస్టేబుళ్లను సైతం ఈ కేసులో అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా డబ్బు పంపిణీతో పాటు వ్యాపారుల ఫోన్లు ట్యాప్ చేశారనే ఆరోపణలున్నాయి. దీనిపైనా దర్యాప్తు బృందం విచారిస్తోంది. అయితే, ఫోన్ ట్యాపింగ్ కు వినియోగించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని హైదరాబాద్ నుంచే సమకూర్చుకున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. మాదాపూర్ లోని ఓ ఇన్నోవేషన్ ల్యాబ్ ఇందుకు సంబంధించి టెక్నలాజికల్ టూల్ ను అందించే కన్సల్టెన్సీగా వ్యవహరించినట్లు తేలింది. టెలీ కమ్యూనికేషన్ రంగంలో అపార అనుభవం ఉన్న ఆ కంపెనీ ద్వారానే సాఫ్ట్ వేర్ ను సమకూర్చుకున్న ప్రణీత్ బృందం.. దీన్ని అక్రమ వ్యవహారాలకు వినియోగించినట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఎస్ఐబీలోనే రెండు ప్రత్యేక గదులు ట్యాపింగ్ వ్యవహారానికి కేంద్రంగా ఉన్నాయని.. బయటి ప్రాంతాల్లో సర్వర్లు పెట్టి నిఘా ఉంచలేదని ఇప్పటివరకూ జరిగిన దర్యాప్తులో తేలింది. అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ పూర్తి కాగానే ఫోన్ ట్యాపింగ్ నిలిపేసినట్లు దర్యాప్తులో తేలింది. ఎస్ఐబీలో 17 కంప్యూటర్లలోని 42 హార్డ్ డిస్క్ లను తీసేసి.. వాటి స్థానంలో కొత్త వాటిని అమర్చారని తెలుస్తోంది. ఈ కారణంగా మావోయిస్టులకు సంబంధించిన సమాచారం కూడా లేకుండా పోయిందని సమాచారం. పోలీస్ విచారణలో ప్రణీత్ రావు ఇచ్చిన సమాచారం ఆధారంగానే మూసీ నదిలో నాలుగో బ్రిడ్జి కింద హార్డ్ డిస్క్ శకలాలను స్వాధీనం చేసుకున్నారు. ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని సీరియస్ గా తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక బృందం ఆధ్వర్యంలో దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో మొదట మాజీ పోలీస్ అధికారి ప్రణీత్ రావు ను అరెస్ట్ చేసింది. విచారణలో ఆయన ఇచ్చిన సమాచారం ఆధారంగా అడిషనల్ ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నను అరెస్ట్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నేతల ఫోన్లతో పాటు ప్రముఖుల ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలున్నాయి. ముఖ్యంగా నేతల ఫోన్లు ట్యాప్ చేసి వారి ఎన్నికల సంబంధిత, వ్యక్తిగత విషయాలపై నిఘా పెట్టారని అభియోగాలున్నాయి. తెలంగాణలో ప్రభుత్వం మారిన సమయంలో ప్రణీత్ రావు ఫోన్

ట్యాపింగ్ ఆడియో రికార్డు చేసిన హార్డ్ డిస్క్ లను ధ్వంసం చేశారని పోలీసులు గుర్తించారు. ఈ కేసులో మార్చి 28న టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావును పోలీసులు అరెస్ట్ చేసి విచారిస్తున్నారు.

# చిత్తూరులో వేడెక్కుతున్న రాజకీయం

**చిత్తూరు,ఏప్రిల్8(అక్షరం న్యూస్)**

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో రాజకీయ వేడి సెగ పుట్టిస్తోంది. బద్ధ శత్రువుల మధ్య ఘాటైన విమర్శలు రాజకీయ వేడిని పెంచుతున్నాయి. పెద్దిరెడ్డి వర్సెస్ నల్లారి మధ్య పొలిటికల్ ఫైట్ కాక రేపుతోంది. మంత్రి పెద్దిరెడ్డి ప్రాతినిత్యం వహిస్తున్న పుంగనూరు నియోజకవర్గంపై ఫోకస్ పెట్టిన రాజంపేట పార్లమెంటు కూటమి అభ్యర్థి మాజీ సీఎం కిరణ్ ఘాటైన విమర్శలే చేస్తున్నారు. బీజేపీ అభ్యర్థి కిరణ్‌పై కూడా అదే రీతిలో కౌంటర్ అటాక్ ఇస్తున్నారు మంత్రి పెద్దిరెడ్డి. రాజంపేట పార్లమెంటు వైసీపీ అభ్యర్థిగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి బరిలో నిలిచారు. దీంతో ఎన్నో ఏళ్లుగా ఉన్న రెండు కుటుంబాల మధ్య వైరం ఇప్పుడు ఇప్పుడు మరోమారు ఎన్నికల సవాళ్లకు వేదికగా మారింది. నాలుగు రోజుల క్రితం పుంగనూరులో మంత్రి పెద్దిరెడ్డిపై కిరణ్ చేసిన కామెంట్స్, ఆ మరుసటి రోజే కిరణ్‌పై మంత్రి పెద్దిరెడ్డి కౌంటర్ అటాక్ జరిగింది. ఆదివారం రొంపిచర్లలో పర్యటించిన రాజంపేట బిజెపి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. పనిలో పనిగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన మాజీ సీఎం కిరణ్ మంత్రి పెద్దిరెడ్డి కుటుంబాన్ని టా÷-గ్గ÷ట్ చేశారు. పెద్దిరెడ్డి ఫ్యామిలీ పాడి, మామిడి రైతాంగాన్ని నిలువు దోపిడీ చేస్తోందని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధి అంటే పెద్దిరెడ్డి కుటుంబం మాత్రమే అభివృద్ధి అని విమర్శించారు. అనుమతులు లేకుండా పెద్దిరెడ్డి కుటుంబం చేసిన రెండు ప్రాజెక్టు పనులకు రూ.100 కోట్లు జరిమానా విధించిందని ఇదంతా ఎవరి సొమ్ము అని మాజీ సీఎం కిరణ్ కుమార్ ప్రశ్నించారు . పెద్దిరెడ్డి ఆయన కుటుంబం అధికార అహంతో పోలీసుల అండ చూసుకొని రెచ్చిపోతుందన్నారు. అభివృద్ధిపై ప్రశ్నిస్తే పోలీసులను అడ్డుపెట్టుకొని అక్రమ కేసులు బనాయిస్తున్నారని విమర్శించారు. పుంగనూరు ప్రాంతంలో 5ఏళ్లలో చేసిన నిర్వాహకమేంటని ప్రశ్నిస్తే తాను ఓటమి భయంతో మాట్లాడుతున్నానని విమర్శిస్తున్నారని కిరణ్ అన్నారు. మట్టి, మైన్స్, రెడ్ శాండిల్, ఇసుకలో భారీ దోపిడీ జరిగిందని ఈ ప్రాంత అభివృద్ధిని బాధ్యతగా తీసుకుంటానని హామీ ఇచ్చారు. బెదిరింపులకు అక్రమ కేసులకు భయపడకుండా ప్రజలు ఓటు వేయాలని కేంద్ర బలగాల భద్రతతో ఓటు వేసే అవకాశం ఉంటుందన్నారు కిరణ్. తిరుపతి ఉప ఎన్నికల్లో 35 వేల దొంగ ఓట్లపై సిబిఐ విచారణ జరిపిస్తామన్నారు. ఇది అతి పెద్ద క్రైమ్?గా అభిప్రాయపడ్డ కిరణ్ దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. సిబిఐ విచారణ కన్నా ముందు ఓటుతో పెద్దిరెడ్డిని చిత్తుగా ఓడించాలని పిలుపు నిచ్చారు మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి.

## సిఎం రేవంత్‌కు తప్పిన ముప్పు

మొదటి పేజి తరువాయి

దీంతో కారు సడెన్‌గా ఆగిపోయింది. హైదరాబాద్ నుంచి కొడంగల్ వెళ్లే సమయంలో వికారాబాద్ జిల్లా మన్నెగూడా వద్ద ఈ ఘటన జరిగింది. టైర్ పేలడంతో అందరూ భయంతో ఉలిక్కిపడ్డారు. వెంటనే వాహనాల నుంచి బయటకు వచ్చారు. కాన్వాయ్‌లో వెళ్తున్న నాయకులకు ఎలాంటి ప్రమాదం సంభవించకపోవడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం పేలిన టైర్లు రిపేర్ చేయడంతో మళ్లీ కొడంగల్‌కు బయలు దేరారు.గతేడాది మార్చిలోనూ రేవంత్‌రెడ్డి ప్రయాణిస్తున్న కాన్వాయ్‌లో ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రాజన్న సిరిసిల్ల జిల్లా రావుపేటలో రేవంత్ రెడ్డి ప్రయాణిస్తున్న కారు.. అతివేగంగా వెళ్తూ అదుపుతప్పి కాన్వాయ్‌లో ముందున్న కారును ఢీకొట్టింది. దీంతో వరుసగా ఆరు కార్లు ఒకదానికి ఒకటి గుద్దుకున్నాయి. అయితే ఎయిర్ బెలూన్లు తెరుచుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. మొత్తం ఏడు కార్లు ధ్వంసమయ్యాయి. కాగా సీఎం రేవంత్ సోమవారం కొండగల్‌కు చేరుకున్నారు. కాంగ్రెస్ కార్యకర్తలతో లోక్ సభ ఎన్నికలపై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో అనుచరించాల్సిన వ్యూహాలపై దిశానిర్దేశర చేశారు. తన సొంత నియోజకవర్గం కొడంగల్ మహబూబ్‌నగర్ పరిధిలోనే ఉండటంతో.. ప్రత్యేక దృష్టి చెప్పారు సీఎం.

## కెసిఆర్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారం

➢ మొదటి పేజి తరువాయి

పలువురు రైతులు ఆయనకు సమస్యలు ఏకరువు పెట్టారు. సాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని గులాబీ బాస్ దృష్టికి తెచ్చారు. మంచినీళ్లకు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు కొందరు చెప్పారు. దీనిపై స్పందించిన కేసీఆర్.. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. అంతకు ముందు జనగామసూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో కేసీఆర్ పర్యటించారు. తెలంగాణలో అన్నదాతలు మళ్లీ ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి వస్తుందని అనుకోలేదని.. ఈ పరిస్థితి ఎందుకు వచ్చిందో అంతా ఆలోచించాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. పంటలు పరిశీలించిన అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. 'కాంగ్రెస్ 100 రోజుల పాలనలో 200 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉన్న తెలంగాణకు స్వల్ప కాలంలోనే ఈ దుస్థితి ఎందుకు రావాలి.?. సాగునీళ్లు ఇస్తారని నమ్మి రైతులు పంటలు వేసుకున్నారని.. ముందే చెబితే వేసుకునే వాళ్లం కాదని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయి. ఇంత కష్టకాలం వస్తుందని నేను ఎప్పుడూ అనుకోలేదు.' అని కేసీఆర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో షాక్

➢ మొదటి పేజి తరువాయి

కవిత మొబైల్ ఫోన్లను మార్చారు. ఆధారాలు ధ్వంసం చేశారు. ఫోన్లలో సమాచారాన్ని డిలీట్ చేశారు. 9 ఫోన్లలో డేటా డిలీట్ చేశారు. మొత్తం 10 ఫోన్లను ఫోరెన్సిక్ లాబ్‌కు పంపాం. 9 ఫోన్లను ఫార్మాట్ చేశారు. లిక్కర్ కేసులో కవిత పాత్రపై దర్యాప్తు కొనసాగు తుంది. కవిత బ్యాంకు ఖాతాలు, ఐటీఆర్ వివరాలు,కుటుంబ వ్యాపార వివరాలు ఇవ్వలేదు. ఫోరెన్సిక్ లాబ్ డేటా ప్రకారం 4 ఫోన్లు ఫార్మాట్ చేయబడ్డాయి. ఈ కేసులో వందల కొద్దీ డిజిటల్ పరికరాల్లో డేటా డిలీట్ చేయబడింది. కేసు దర్యాప్తు కీలక దశలో ఉంది.. ఈ సమయంలో కవితకు బెయిల్ ఇవ్వడం కేసు దర్యాప్తుకు ఆటంకం కలుగుతుంది. లిక్కర్ వ్యాపారంలో కవిత వాటా 33 శాతం. మాగుంట రాఘవరెడ్డి వాటా 33 శాతం. దినేష్ అరోరా అప్రూవర్ మారాకా అన్ని విషయాలు చెప్పాడు. వంద కోట్ల రూపాయలు కవిత ఆలోచన మేరకే ఆమ్ ఆద్మీ పార్టీకి ముడుపుల రూపంలో ఇచ్చారు. బుచ్చిబాబు ఫోన్ నుంచి డేటా రికవరీ చేశాము. ఆ డేటా ఆధారంగా కవితను విచారించాము. అరుణ్ పిళ్ళైతో కవితను విచారించాము. అప్రూవల్‌గా మారిన వ్యక్తిని తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పవద్దంటూ కవిత బెదిరించారు' అని న్యాయవాది జోయబ్ హోస్సేన్ వెల్లడించారు. కవితకు వ్యతిరేకంగా సేకరించిన ఆధారాలను జడ్జికి సమర్పించారు. అలాగే కవితకు బెయిల్ ఇవ్వాలన్న వాదనను తిరస్కరించాలని కోర్టును ఈడీ తరపు న్యాయవాది జోయబ్ హోస్సేన్ కోరారు. ఈడీ వాదనతో ఏకీభవించిన ధర్మాసనం కవితకు బెయిల్‌ను నిరాకరించింది.

## వలంటీర్ల పునరుద్దరణపైనే తొలిసంతకం

ఒంగోలు,ఏప్రిల్8(అక్షరం న్యూస్)

ఎన్నికలు ముగిసి అధికారంలోకి వచ్చిన తరువాత వాలంటీర్ల వ్యవస్థ పునరుద్ధరణపై తొలిసంతకం చేస్తానని ఏపీ సీఎం వైఎస్ జగన్ ప్రకటించారు. ప్రకాశం జిల్లాలో కొనసాగుతున్న మేమంతా సిద్ధం బస్సుయాత్ర సందర్భంగా పింఛన్‌దారులతో నిర్వహించిన ముఖాముఖిలో మాట్లాడారు. ఎన్నికల లబ్ది కోసం అబద్దపు మాటలతో మోసం చేసే నాయకులను ప్రజలెవ్వరూ నమ్మవద్దని కోరారు. చంద్రబాబు కూటమి నోటికొచ్చిన అబద్దాలతో ప్రజల వద్దకు వస్తున్నారని వారితో జాగ్రత్తగా ఉండాలని కోరారు. చంద్రబాబుకు ఓటేస్తే పులినోట్లో తలపెట్టినట్టేనని పేర్కొన్నారు. జనాభా ప్రకారం అత్యధిక పెన్షన్లు ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని వెల్లడించారు. నెలకు రూ. 2వేల కోట్లు పెన్షన్లుకే ఇస్తున్నామని అన్నారు. పింఛన్‌దారులు ఇబ్బందులు పడకుండా ఇంటివద్దకే వచ్చి డబ్బు ఇచ్చేందుకు వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చామని స్పష్టం చేశారు. మరోసారి అధికారంలోకి వచ్చిన తరువాత వాలంటీర్ వ్యవస్థను మరింత పటిష్టపరుస్తామని చెప్పారు. ఏనాడు కూడా పేదల గురించి ఆలోచించని చంద్రబాబుకు ఓటేసి మోసపోవద్దని సూచించారు. రాజకీయాలు ఇప్పుడు పాతాళానికి వెళ్లిపోయాయి. విలువలులేని, విశ్వసనీయతలేని రాజకీయాలు వచ్చేశాయి. వీటిని మార్చేందుకు మీ బిడ్డగా అడుగులు ముందుకు వేస్తున్నాను అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.అవ్వాతాతల గురించి పట్టించుకోవాలంటే ప్రేమ ఉండాలి. చంద్రబాబుకు అవ్వాతాతల మీద ప్రేమే లేదన్నారు. చంద్రబాబుకు ఓటు వేస్తే పులి నోట్లో తల పెట్టినట్లే అని సూచించారు. కాగా, సీఎం జగన్ మేమంతా సిద్ధం బస్సుయాత్ర పదకొండో రోజు ప్రకాశం జిల్లాలో కొనసాగుతోంది. ఈ సందర్భంగా సీఎం జగన్ అక్కడ ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్ మాట్లాడుతూ..'గత ప్రభుత్వంలో ఎంత మందికి పెన్షన్ వచ్చేది. అప్పట్లో పెన్షన్ ఎంత వచ్చేదో మీకు గుర్తుందా?. కొన్ని విషయాలు ఆలోచించాలని అవ్వాతాతలను కోరుతున్నాను. గత ఎన్నికలకు ఆరు నెలల ముందు వరకు 39 లక్షల మందికి మాత్రమే పెన్షన్ వచ్చేది. మీ బిడ్డ ప్రభుత్వంలో 66 లక్షల మందికి పెన్షన్ ఇస్తున్నాం. ఇప్పుడు మీ బిడ్డ ప్రభుత్వంలో వచ్చిన మార్పు గమనించండి. అవ్వాతాతలు పెన్షన్ కోసం అవస్థలు పడకూడదనేది నా కోరిక. అవ్వాతాతల ఆత్మగౌరవం గురించి నేను ఆలోచన చేశాను. దేశంలో ఎక్కడా లేని విధంగా వాలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చాం. వాలంటీర్లతో నేరుగా అవ్వతాతల ఇంటికే పెన్షన్ పంపించాం. 56 నెలలుగా మన ప్రభుత్వం ప్రతీ నెల ఒకటో తేదీన ఉదయమే పెన్షన్ అందించాం. గత ప్రభుత్వం అరకొరగా పెన్షన్ ఇస్తూ ఉంటే దానిని మార్పు చేశాం.

## విపక్షాలను జైల్లో పెట్టడమే మోడీ గ్యారెంటీ

**కోల్‌కతా,ఏప్రిల్8(అక్షరం న్యూస్)**

ప్రధాని మోదీ చెబుతున్న 'మోదీ కా గ్యారంటీ' అంటే ప్రతిపక్ష నేతలను జైల్లో వేయడమని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఘాటు విమర్శలు చేశారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె జలపాయిగురిలో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మోదీ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందన్నారు. సార్వత్రిక ఫలితాలు వెలువడే జూన్ 4లోపే ప్రతిపక్షాలన్నింటినీ బీజేపీ జైల్లో వేయిస్తుందని అన్నారు. 'మోదీ గ్యారెంటీ ఏంటి? జూన్ తర్వాత అందరినీ జైల్లో పెడతారా. ఇదేనా ప్రధాని భాష? జూన్‌లో ఎన్నికలు ముగిశాక ప్రతిపక్షాలను ఎందుకు అరెస్టు చేస్తారు. హిందుస్థాన్‌ని జైలులా మార్చేశారు. ఓ జేబులో ఎన్ఐఏ, మరో జేబులో ఉన్న సీబీఐ, ఈడీ, ఐటీవంటి దర్యాప్తు సంస్థలను ప్రతిపక్షాలపైకి ఉసిగొల్పు తున్నారు. ఐటీ, ఈడీ సంస్థలు బీజేపీకి నిధులు సేకరించే వ్యవస్థలు. బీజేపీ రాజకీయ లక్ష్యాల కోసం దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతోంది. టీఎంసీ కార్యకర్తలను జైల్లో ఉంచారు. ఎన్నికల తరువాత బీజేపీ నేతలను జైల్లో పెడతామని చెబితే ఎలా ఉంటుంది. కానీ అలా మాట్లాడటం ప్రజాస్వామ్యంలో ఆమోదయోగ్యం కాదు' అని దీదీ కామెంట్స్ చేశారు. బెంగాల్‌లో 2019 ఎన్నికల్లో 42 లోక్‌సభ స్థానాలకుగానూ 18 స్థానాల్లో బీజేపీ విజయం సాధించింది. తృణమూల్ 22 స్థానాల్లో గెలుపొందింది. అయితే 2021 రాష్ట్ర ఎన్నికలలో తృణమూల్ ఘన విజయం సాధించింది. ఈ మధ్య కాలంలో బెంగాల్ లో సంచలనం సృష్టించిన సందేశ్‌ఖాలీ వివాదం టీఎంసీని ఇరుకున పెట్టింది. ప్రధాన ప్రతిపక్షం బీజేపీ ఈ అంశాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంది. దీంతోపాటు టీఎంసీ సుదీర్ఘ కాలం అధికారంలో ఉండటంతో సాధారణంగా ప్రజా వ్యతిరేకత ఉంటుందని.. అది తమకు అనుకూలిస్తుందని భావిస్తోంది.

# గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలి..

- **మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..**

వరంగల్ జిల్లా /సంగెం /ఏప్రిల్ 08/అక్షరం న్యూస్.

లోక్‌సభ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ సెగ్మెంట్ లో పార్టీ అభ్యర్థిని ఎవరిని సూచించిన గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కృషిచేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.సోమవారం హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో సంగెం మండలంలోని అన్ని గ్రామాల నాయకులు,కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ..లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా వరంగల్ సెగ్మెంట్లో పార్టీ ఎవరిని సూచించిన ఆ అభ్యర్థి గెలుపుకు ప్రతికార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలి.కార్యకర్తలు, నాయకులందరూ ఐక్యతతో కృషి చేసి కేంద్ర, రాష్ట్ర వైఫల్యాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ తొలిముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన పనులు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి, ప్రాజెక్టులతో జరిగిన మేలు గురించి గడపగడపకూ వెళ్లి వివరించాలని సూచించారు. పార్టీకి నమ్మకద్రోహం చేసి పార్టీలు మారిన వారితో నష్టంలేదు.మళ్లీ పార్టీలోకి వారు వస్తానన్న తీసుకునే ప్రసక్తేలేదు.నేను పార్టీ మారుతున్నానని కొంతమంది అసత్యపు ప్రచారాలు చేస్తున్నారు.అలాంటి ప్రచారాలను ఎవరు నమ్మొద్దు.పార్టీ మారేది లేదని స్పష్టం



చేశారు.ఉద్యమనాయకుడు,తెలంగాణరాష్ట్ర సాధకుడు మాజీ సీఎం కేసీఆర్ వెంటే ఉంటా.. అధికారంలోకి వస్తే వందరోజుల్లో హామీలు అమలుచేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ.. వంద రోజులు దాటినా హామీల అమలు ఎటుపాయె? లోక్‌సభ ఎన్నికల్లో ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతరు అని,కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు.కాంగ్రెస్ వచ్చినప్పటినుంచి ఇటు రైతులు, అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితులొచ్చాయి.నేడు పదేండ్లు సీఎంగా కేసీఆర్ చేసిన కృషి అభినందించదగినదనే విషయాన్ని ఇప్పుడు ప్రజలు మాట్లాడుకుంటున్నారు. కాంగ్రెస్ కు ప్రజల్లో ఆదరణ తగ్గింది, వ్యతిరేకత మొదలైంది..లోక్ సభ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్.అభ్యర్థులను ప్రజలు భారీ మెజారిటతో గెలిపివ్వడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారు.ఈ సమావేశంలో జెడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి,మండల అధ్యక్షులు పసునూరి సారంగపాణి,వైస్ ఎంపిపి బుక్క మల్లయ్య,నాయకులు పులుగు సాగర్ రెడ్డి,ధొనికేల మల్లయ్య,ఉండీల రాజు,బొంపెల్లి దిలీప్ రావు,షాబోతు శ్రీనివాస్,గుగులోతు వీరమ్మ,ఎంపిటిసిలు,మాజీ సర్పంచులు,గ్రామ పార్టీ అధ్యక్షులు,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన ముందస్తు ఉగాది వేడుకలు



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఏప్రిల్-08(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండల కేంద్రం లోని నవ జ్యోతి ఆంగ్ల పాఠశాలలో సోమవారం నిర్వహించిన ముందస్తు ఉగాది వేడుకలు అలరించాయి. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు విద్యార్థులు తెలుగుదనం ఉట్టిపడేలా సంప్రదాయ దుస్తులు ధరించారు. పాఠశాలలో షడ్రుచుల సమ్మేళనంతో తయారు చేసిన ఉగాది పచ్చడిని గ్రామస్థులకు పంచిపెట్టారు. అనంతరం ఉపాధ్యాయులు పంచాగ శ్రవణం చదివి వినిపించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ నూతన ఉత్సాహాలకు నాంది మన తెలుగు వారి ఉగాది పండుగ అని, ఉగాది అనే పదం యుగాది నుండి వచ్చిందని, సంవత్సరంలో మొదటి రోజు చైత్ర శుద్ధ పాడ్యమి రోజున జరుపుకుంటారని, నూతన ఉత్సాహాలకు నంది మన తెలుగువారి ఉగాది పండుగ అని,వసంత ఋతువు ఆగమనంతో ప్రారంభమైన రోజున షడ్రుచులు కలిపిన ఉగాది పచ్చడి తయారు చేసి సేవిస్తారని, తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు అనే ఆరు రుచులు కలిగిన బెల్లం, చింతపండు,ఉప్పు,కారం,వేపపువ్వు, మామిడికాయలు తగిన మోతాదులో మన రుచికి తగినట్టుగా కలిపి తయారు చేస్తారని అన్నారు.అనంతరం షడ్రుచుల కలయికతో తయారుచేసిన ఉగాది పచ్చడి విద్యార్థులందరికీ అందజేసి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో.కరస్పాండెంట్ కేజె ప్రకాష్ ఉపాధ్యాయునిలు స్రవంతి, సునీత, అశ్విని ,పద్మ, ధనలక్ష్మి విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఇసుక రీచ్ లను రద్దు చేయాలి

- **కలెక్టరేట్ లో మానేరు తీరా గ్రామాల రైతుల వినతి**



పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్ 8 అక్షరం న్యూస్‌బీ

కాల్వ శ్రీరాంపూర్ మండలం మొట్లపల్లి కిష్టంపేట మిర్జింపేట సమీపంలో గల మానేరు నదిలో ఏర్పాటుచేసిన ఇసుక రీచ్ లను వెంటనే రద్దు చేయాలని ఆయా గ్రామాల రైతులు విజ్ఞప్తి చేశారు.అడ్డగోలు ఇసుక తరలింపు వల్ల భూగర్భ జలాలు అడుగంటుపోయి సాగునీటి కష్టాలు ఎదురవుతున్నాయని, ఈ రబీ పంట కాలంలో నీరంధక పంట పొలాలు ఎండిపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మీర్జ%శీ%పేట కిష్టంపేట మొట్లపెల్లి గ్రామాల్లో మంజూరైనా ఇసుక రీచులను వెంటనే రద్దు చెయ్యాలని పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ఏవో శ్రీనివాస్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇసుక రీచుల్ల కారణంగా అడ్డు అదుపు లేకుండా ఇసుక తరలించడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయి సాగునీటి కష్టాలు దేవుడెరుగు కానీ తాగునీటికే ఇబ్బంది ఎదురవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఇసుక రీచ్ లని వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మాజి ఎంపీటీసీ పోశాల సదానందం గౌడ్ మాజి సర్పంచ్ మాదసి సతీష్ ఉయ్యాల పోచాలు ఉయ్యాల స్వామి పుల్లూరి సాగర్ పంజలా చమన్ కడెం మహేష్ కాషాగోని కొమురయ్య కాషాగోని సది ఈరవేనా రవి బేతి మల్లయ్య బొమ్మ శ్రీనివాస్ అనుముల రామ్ ప్రసాద్ లింగయ్య మూడు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారులి

## గాయత్రి విద్యానికేతన్ లో ముందస్తు ఉగాది వేడుకలు




పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 08 అక్షరం న్యూస్

పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లొ సోమవారం ముందస్తు ఉగాది క్రోధి నామ సంవత్సర వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ యుగం ఆరంభమైన దినమునే మనం ఉగాదిగా జరుపుకుంటున్నామని అన్నారు ఇది మన తెలుగు సంవత్సరాది అని చైత్ర శుద్ధ పాడ్యమి నాడు వచ్చే ఈ ఉగాది పర్విదినానికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు ఈ పండగ రోజున ప్రత్యేకంగా షడ్రుచుల సమ్మేళనంగా తయారు చేసే ఉగాది పచ్చడి మన జీవితంలో జరిగే వివిధ అనుభవాలను సూచిస్తుంది జీవితంలోని అన్ని భావనలను చెప్పే భావం ఇందులో ఇమిడి ఉంది అన్నారు ఈ పచ్చడిలో కలిపిన ఒక్కొక్క పదార్థం ఒక్కో భావానికి అనుభవానికి ప్రతీక అన్నారు తెలుగుదనం ఉట్టిపడేలా ఉన్న చిన్నారుల సంప్రదాయ వేషధారణ చూపరులను ఆకట్టుకుంది పండగ గొప్పదనాన్ని గూర్చి 8 వ తరగతి కి చెందిన ఉట్నూర్ చక్రిక తాళ్ళపెళ్ళి దర్శ మరియు 9 వ తరగతి కి చెందిన బొజ్జ అక్షర లు తమదైన శైలిలో ఇచ్చిన ఉపన్యాసాలు అందరూ ఆసక్తిగా విన్నారు విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యాలు ఉగాది పండుగ విశిష్టతను తెలిపేలా ఉండి అందరినీ ఆకర్షించాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వేద పండితులు కొండపాక శ్రీనివాసాచార్యులు ఉగాది పండగ విశిష్టత ఉగాది పంచాంగ శ్రవణం గురించి అందరికీ వివరించగా విద్యార్థులంతా ఆసక్తిగా విన్నారు అనంతరం కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి బాలలే భావి భారత పౌరులు కాబట్టి అంతరించిపోతున్న భారత దేశ పురాతన సంస్కృతీ సంప్రదాయాల పట్ల పిల్లలకు కూడా అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ ఉగాది పండగ విశిష్టతను తెలిపేలా నేడు ముందస్తు ఉగాది సంబరాలను పాఠశాలలో నిర్వహించినట్లు తెలిపి విద్యార్థినీ విద్యార్థులకు పోషకులకు ఉగాది పచ్చడిని పంపిణీ చేసి అందరికీ క్రోధి నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్ రజియుద్దీన్ నవీన్ స్రవంతి ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు పోషకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

- **అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**
- **సకాలంలో నిర్దేశిత లక్ష్యం మేరకు రైస్ డెలివరీ పూర్తి చేయాలి**

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ -08 అక్షరం న్యూస్‌బీ

జిల్లాలో నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో యాసంగి 2023-24 ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ,లి నాణ్యమైన ధాన్యాన్ని పూర్తి స్థాయిలో మద్దతు ధరపై రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయాలని, నిర్దేశించుకున్న లక్ష్యం ప్రకారం పూర్తి స్థాయిలో 305 ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం లోగా ప్రారంభించాలని అదనపు కలెక్టర్



సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు, నీడ సౌకర్యం కల్పించాలని, ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తేమ యంత్రాలు, అవసరమైన మేర ప్యాడి క్లీనర్లు అందుబాటులో ఉంచాలని, ధాన్యం ప్యాడీ క్లీనర్ తో శుభ్రం చేసిన తర్వాతనే కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. అనంతరం లిఅదనపు కలెక్టర్ సుల్తానాబాద్ మండలం కాట్నపల్లిలోని సాయి సరస్వతి ఇండస్ట్రీస్, బొంతకుంట్ల పల్లిలోని నందిని ఇండస్ట్రీస్, స్రవంతి ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను తనిఖీ చేశారు.లి

ఖరీఫ్ 2023 కు సంబంధించి రైస్ మిల్లింగ్ ప్రక్రియ సకాలంలో పూర్తి చేస్తూ ఎప్పటి కప్పుడు ఎఫ్.సి.ఐ కు రైస్ డెలివరీ చేయాలని, పూర్తి సామర్థ్యం మేరకు రైస్ మిల్లులను నడపాలని, సకాలంలో నిర్దేశించిన లక్ష్యం మేరకు రైస్ డెలివరీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. రైస్ మిల్లుకు కేటాయించిన దాన్యం, సరఫరా చేసిన బియ్యం, రైస్ మిల్లులో అందుబాటులో ఉన్న ధాన్యం, తదితర వివరాల రిజిస్టర్లను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ ప్రవీణ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కే.రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం...!

**ఆకలివేస్తే అన్నము.. దహము వేస్తే నీరు.. ఆపదలో ఉన్న వాళ్ళను ఆదుకోవడమే మన చారిటబుల్ ట్రస్ట్ లక్ష్యం.**



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఏప్రిల్ - 08 (అక్షరం న్యూస్):

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పురపాలక సంగం సూచనల మేరకు భక్తులకు, ప్రజలకు దాహార్తి తీర్చడానికి వేములవాడ రాజన్న గుడి ముందు మన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ట్రస్ట్ సభ్యుల సహకారంతో సోమవారం రోజు ప్రారంభించడం జరిగినది.మండుతున్న ఎండల్లో ప్రజలకు గుడి దర్శనానికి వచ్చిన భక్తులకు గొంతు తడుకోవాలంటే పలు దిక్కులు చూడాల్సిన అవసరం లేకుండా గుడి ముందు భాగంలో దాహం తీర్చుకోవడానికి భక్తులకు, ప్రజలకు సౌకర్యార్థం మన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ట్రస్ట్ సభ్యుల చేతుల మీదుగా ఏర్పాటు చేయడం జరిగినది..ఆకలివేస్తే అన్నము.. దహము వేస్తే నీరు.. ఆపదలో ఉన్న వాళ్ళను ఆదుకోవడం.. చదువుకునే వారికి స్థోమత లేక పోతే చదివించడం ఇలాంటి సేవలు చేయడం మన చారిటబుల్ ట్రస్ట్ స్వంతం అని ప్రజలు కొనియాడుతున్నారు..ఇట్టి కార్యక్రమంలో మన చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## పాఠశాలలో మౌలిక వసతుల నిర్మాణం కోసం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సమావేశం



ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 08(అక్షరం న్యూస్) ఓదెల జిల్లా పరిషత్ పాఠశాలలో

సోమవారం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సమావేశం అధ్యక్షులు ఐలి రాధిక కన్వీనర్ వి పద్మ మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కల్లూరు మాట్లాడుతూ. అమ్మ ఆదర్శ పాఠశాలకు అవసరమైన బాలురు బాలికల టాయిలెట్స్ ను మరియు త్రాగునీటి నీటి వసతి సౌకర్యాన్ని మరియు వివిధ రకాల మౌలిక సదుపాయాలను పరిశీలించడం జరిగిందని పాఠశాల అవసరాన్ని గుర్తించి వాటి నిర్మాణమరమ్మత్తులను చేపట్టుటకు కమిటీ అధ్యక్షులు కన్వీనర్ కమిటీ సభ్యుల ఆమోదంతో నిర్మాణం చేయడం కోసం తీర్మానం చేయడం జరిగిందని త్వరగా పార్టీ పనులు పూర్తి చేస్తామని అన్నారు సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది

## ఉగాది పండగ విశేషమేమిటి ఉగాది ఎందుకు జరుపుకుంటారు ఉగాది పచ్చడ కు ప్రాముఖ్యత ఏమిటి అక్షరం విశ్లేషణ

ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 08(అక్షరం న్యూస్) ఉగాది పండగ పర్వదినానికి ఎందుకంత ప్రాముఖ్యత ఉగాది ఎందుకు జరుపుకుంటారు ఉగాది పచ్చడి ప్రాముఖ్యత ఏంటి ఉగాదిలో ఉగా అంటే నక్షత్రం గమనం నక్షత్రం గమనానికి అది ఉగాది అంటే సృష్టి ఆరంభమైనది నమో ఉగాది యుగం అనగా ద్వయం లేదా జంట అని అర్థం ఉత్తరాయణ దక్షిణాయన ద్వయం సంయుతం యుగం కాగా ఆ యుగానికి అది ఉగాదిగా మారింది ఉగాది శబ్దానికి ప్రతిరూపంగా ఉగాదిగా రూపొందింది ఉగాది అంటే అందరికీ గుర్తుకు వచ్చేది తెలుగువారి పండగ తెలుగు సంవత్సరం ఈరోజు నుంచే



ప్రారంభమవుతుంది కాబట్టి ఇది తెలుగు వారికి పండగ గుర్తింపు తెచ్చుకుంది చైత్ర శుద్ధ పాండ్యమి నాడు వచ్చే ఈ పర్వదినానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది నూతన సంవత్సరంలోకి రాశి ఫలాలు గ్రహ స్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకొని గ్రహ శాంతులు లాంటివి జరిపించుకొని సుఖంగా ఉండేందుకు పంచాంగ శ్రవణాన్ని చేస్తారు మరి కొన్ని రోజుల్లో ఈ సంవత్సరానికి ముగింపు పలికి నూతన సంవత్సరానికి స్వాగతం పలకనున్న నేపథ్యంలో ఉగాది విశిష్టత

### ఉగాది పచ్చడి

ఉగాది ఎందుకు జరుపుకుంటారు ఉగాది పచ్చడి ప్రాముఖ్యత ఏంటి?

అగస్త్య అది అనేది ఉగాది ఉగా అనగా నక్షత్రం గమనం జన్మ ఆయుష్షుల కు మొదటిరోజు కానుకగా ఉగాది అయింది ఇంకో విధంగా చెప్పాలంటే యుగం అనగానే రెండు లేక జాబితా అని కూడా అర్థం ఉత్తరాన దక్షిణాన అనబడే ఆయన దయ సంయుతం సంవత్సరం కాగా ఆ యుగానికి అధి ఉగాది అయింది అదే సంవత్సరాది ఉగాది వసంతాలకు గల అభినవ సంబంధం సూర్యుడికి సకల ఋతువులకు ప్రాతః

సాయంకాల ది త్రికాల ములకు ఉషా దేవత ఏ మాతృ స్వరూప భారతీయ సంప్రదాయ ప్రకారం క్షేత్ర శుక్ల పాండవీ నాడే అనగా ఉగాది రోజు సృష్టి జరిగిందని పురాణహితంగా చెప్పబడింది అందుకోసం తెలుగు వారే కాకుండా మరాఠీలు కూడా ఈరోజు గుడిపాండియంగా తమిళీలు పుత్తా%శీ%డు అనే పేరుతో మలయాళీలు విషు అనే పేరుతో సిక్కులు వైశాఖి గా బెంగాలీలు కోయిల వైశాకి గా జరుపుకుంటారు అందుకే ఉగాదికి విశిష్టత ఎంతో ఉంది అదేవిధంగా తీపి పొగరు పులుపు చేదు కలిపి ఉగాది పచ్చడిగా తయారుచేసి ఈ పచ్చడి జీవితంలో జరిగే వివిధ అనుభవాలను సూచిస్తూ జీవితంలో అన్ని భావాలను చెప్పే భావం ఇందులో ఇమిడిన ఉగాది పచ్చడి ఒక్కొక్క పదార్థం ఒక్కొక్క భావానికి అనుభవాన్ని ప్రతిక బెల్లం తీపి ఆనందాన్నికి ప్రతిగా ఉప్పు జీవితంలో ఉత్సాహం రుచికి సాంకేతం వేప పువ్వు చేదు బాధ కలిగించే అనుభవాలు కొబ్బరి చింతపండు పులుపు నేర్పుగా వ్యవహరించాల్సిన పరిస్థితులు పశ్చిమామిడి ముక్క వగరు కొత్త సవాళ్లు కారం సహనం కోల్పోయేటట్లు చేసే పరిస్థితులు ఈ పచ్చడిలో ఎన్ని కారణాలు పొదిగి ఉన్నాయి అందుకే ఈ ఉగాదికి ఇంత ప్రాధాన్యత.

# మనీ పాలిటిక్స్‌ను తరమికొడదాం.!

## కరెంటు మోటార్ల దొంగను పట్టుకున్న పోత్కపల్లి పోలీసులను అభినందించిన ఏసిపి



ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 08 (అక్షరం న్యూస్) ) చాకచక్యంగా పొత్కపల్లి పోలీసులు కరెంటు మోటార్లను దొంగిలించిన వ్యక్తిని పట్టుకున్నందుకు పలువురు పోలీసులను అభినందించిన ఎసిపి గజ కృష్ణ యాదవ్ ఈ సందర్భంగా సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ నిందితుడు కాల్వ శ్రీరాంపూర్ మండల్ నిజాంపేట్ గ్రామానికి చెందిన గోపు సంపతి తండ్రి పేరు కొమురయ్య వయసు 50 సంవత్సరాలు కులం కురుమ నిందితుడి నుండి 20 కరెంటు మోటార్లు ఒక టీవీఎస్ ఎక్సెల్ ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకోవడం జరిగిందని నిందితుడుపై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నామని అన్నారు గత రెండు నెలల నుంచి సుల్తానాబాద్ కాల్వ శ్రీరాంపూర్ పొత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలలో రైతులు పంట సాగు కోసం కాలువలో నీరు పంటకు పెట్టడం కోసం రైతులు వివిధ రకాల మోటర్లు పెట్టి అదేవిధంగా వాగునీరు కోసం పెట్టిన వివిధ రకాల మోటార్లను నైట్ టైం దొంగతనం చేసి తన ఎక్సెల్ బండి పై తీసుకెళ్లి గుర్తుతెలియని వ్యక్తులకు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారని గతంలో నిందితునిపై కాల్వ శ్రీరాంపూర్ పోలీస్స్టేషన్లో సస్పెక్ట్ షీట్ కలదని మరియు గతంలో కూడా పలు నేరాలకు పాల్పడి జైలుకు వెళ్లాడని కానీ తన ప్రవర్తన ఏం మార్పు రాకుండా మరల అదేవిధంగా దొంగతనాలు చేయడం మొదలు పెట్టాడని పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్ తెలిపారు. కరెంటు మోటార్ల దొంగను పొత్కపల్లి స్టేషన్లో విధులు నిర్వహిస్తూ విధి నిర్వహణలో గుంపుల బ్రిడ్జి సమీపంలో వాహనాలను తనిఖీ చేస్తూండగా ఒక ఎక్సెల్ బండి పై ఒక వ్యక్తి అనుమానస్పదంగా వాహనాన్ని ఆపి మరలా వెనుకకు తిప్పి పారిపోవుటకు ప్రయత్నం చేసిన ఆ వ్యక్తిని వెంబడించి పట్టుకున్న ఏఎస్ఐ తిరుపతి ఏఎస్ఐ రత్నాకర్ హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ కానిస్టేబుల్ రాజేందర్ శ్రీనాథ్ శ్రవణ్ లను పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్ అభినందించారు ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి పోత్కపల్లి ఎస్సై అశోక్ రెడ్డి కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై ఓంకార్ యాదవ్ సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు

## శ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఎన్నిక



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఏప్రిల్08/అక్షరం న్యూస్:-మండల పరిధిలో

అయిజ మండల కేంద్రంలోని శ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో కొత్త చైర్మన్ ఎన్నిక సోమవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులుగా 1) తాటికుంట వీరేష్ ఆచారి 2) కారంపొడి బ్రహ్మయ్య చారి 3) కారంపూడి పాలెంకయ్య చారి 4) రామలింగయ్య చారి 5) కాళిదాశాచారి 6)వితలాపురం కృష్ణయ్య చారి 7) వితలాపురం లక్ష్మయ్య చారి ఆలయ కమిటీ చైర్మన్గా కార్పెంటర్ రవి ఆచారి ని ఎన్నుకోవడం జరిగింది. మరియు ఆలయ కమిటీ ఉపాధ్యక్షులుగా 1)తాటికుంట నరసింహ చారి,2) అవంచా శేఖర్ (గోల్డ్ షాప్),ప్రధాన కార్యదర్శిగా,1) కొట్టం కాలేజ్ సిద్ధార్థ చారి. మరియు ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యులుగా 1) సిందనూరు రామయ్య చారి 2) కార్పెంటర్ బ్రహ్మయ్య చారి 3) కార్పెంటర్ తిరుమలేశాచారి 4) కార్పెంటర్ వీరన్న చారి 5) రెక్సిన్ మధు ,6) టీచర్ సత్యం,7) ఆర్టిస్ట్ భీమేషాచారి,8) మిట్టదొడ్డి వీరేశ ఆచారి,9) తాటికుంట కమ్మరి రాజు ఆచారి,10) జెడిదొడ్డి వీరేశ ఆచారి,11) పరదేపురం వీరయ్య చారి,12) కోత మిషన్ రఘు ఆచారి,13) శంకరయ్య చారి ఈ మొదలగు వారందరూ ఈ ఉగాది నుండి వచ్చే ఉగాది వరకు చైర్మన్ గా మరియు కార్యవర్గ సభ్యులుగా కొనసాగుతారని ఆలయ కమిటీ నిర్ణయించడం జరిగింది.

## డ్రామా జూనియర్స్ సీజన్ -7 లో పాల్గొన్న చిన్నారులకు ఘన సన్మానం...!



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఏప్రిల్ - 08 (అక్షరం న్యూస్):

తేదీ 07/04/2024 ఆదివారం రోజున హైదరాబాదు ప్రముఖ సారథి స్టూడియోలో నిర్వహించిన జీ తెలుగు వారి డ్రామా జూనియర్స్ సీజన్ -7 ఆడిషన్స్ లో మొత్తం 550 మంది చిన్నారులు పాల్గొనగా డ్రామా జూనియర్స్ లో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామానికి చెందిన ప్రముఖ కొరియోగ్రాఫర్ పొందుర్తి ఉమేశ్ - కావ్య దంపతుల కుమారులు ( భువన్ దక్ష్ %ు% లవన్ తారక్,) అనే చిన్నారులు ఇద్దరు కూడా డ్రామా జూనియర్స్ లో పాల్గొని వారి యొక్క డైలాగ్స్ తో ప్రతిభ కనబరిచినందుకు వేములవాడ లో తేదీ సోమవారం రోజునరాజన్న సిరిసిల్ల జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య ప్రధాన కార్యాలయంలో గౌరవ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ యెల్ల పోశెట్టి, జిల్లా అధ్యక్షులు సావనపల్లి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి వారాల దేవయ్య, తబలా ఆర్టిస్ట్ సందీప్ మరియు హరీష్, కళాకారుల ఆధ్వర్యంలో చిన్నారులకు సన్మానం చేయడం జరిగింది భవిష్యత్తులో చిన్నారులు చదువుతోపాట కలరంగంలో మంచి ఆర్టిస్టులు గా ఎదిగి తల్లిదండ్రులకు ఊరుకు మన జిల్లాకు మన రాష్ట్రానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకొస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు,సన్మానం చేసిన వేములవాడ కళాకారుల బృందానికి మరియు పెద్దలందరికీ తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

### గద్వాల జిల్లా బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు తట్టే మహేష్



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/ఏప్రిల్08/అక్షరం న్యూస్:-మండల పరిధిలో అనంతరం విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూజోగులాంబ గద్వాల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు తట్టే మహేష్. ఓటరు మేలుకో మణి కాదు మనకు పవర్ కావాలి పాలిటిక్స్ అంటే మనీ అండ్ మజిల్ పవర్ అన్నట్లుగా మారిపోయింది. రాజకీయాల్లో రాణించాలంటే ఇపుడు ఈ రెండు ప్రధానమైపోయాయి. అందుకే రాజకీయ పార్టీల్లో ఇటీవల పారాచూట్ లీడర్లు ఎక్కువయ్యారు. రాజకీయ సిద్ధాంతం ఉండదు. తమ మనీ పవర్‌తో పవర్ సెంటర్ కు ఎపుడూ దగ్గరగానే ఉంటారు. ఏ పార్టీ గెలిచే ఊపు ఉంటే ఆ పార్టీలోకి జంప్ అవుతారు. తమ మనీ పవర్ తో టికెట్లు తెచ్చుకుంటున్నారు. ఎంపీలు, ఎమ్మెల్యేలుగా చట్ట సభల్లోకి ప్రవేశిస్తున్నారు. ఓ సిద్ధాంతం అంటూ లేని వీరికి ప్రధాన పార్టీలు కూడా జై కొడుతున్నాయి. ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందా? ఒకప్పుడు ఎమ్మెల్యే కానీ, ఎమ్మెల్యే అభ్యర్థి కానీ కావాలంటే ఆ పార్టీకి సైనికుడిగా పనిచేసిన చరిత్ర చూసేవారు. పార్టీ లైన్ లో ఉన్నవారినే ఎంపికచేసేవారు. ఒకరు తప్పుకుంటే,ఆ తర్వాతి స్థానంలో ఉన్న వారికి టికెట్ దక్కేది. అందుకే అప్పట్లో సర్పంచ్, బ్లాక్ ప్రెసిడెంట్. ఇలా అంచెలంచెలుగా ఎమ్మెల్యే, ఎంపీ స్థాయికి చేరేవారు. ఇపుడు ఆ పరిస్థితి లేనేలేదు. అప్పటివరకు ఊరు,పేరు లేని నాయకుడు గద్దలా వాలిపోయి డబ్బు కుమ్మరించి టికెట్లు తన్నుకుపోతున్నారు. ఇలాంటి వారితో ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందా అంటే నేతిబీరకాయలో నెయ్యి చందమే. పెంచి పోషించారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత మనీ అండ్ మజిల్ పవర్ పాలిటిక్స్ తగ్గుతాయని అంతా ఆశించారు. తెలంగాణ సెంటిమెంట్ తో కొత్త తరం తెరమీదకు వస్తుందని భావించారు. తాను కుక్కను నిలిపినా గెలుస్తుందని చెప్పుకున్న కేసీఆరే. మనీ పాలిటిక్స్ ను భారీగా పెంచి పోషించారు. డబ్బులున్న పారాచుట్ లీడర్లకే టికెట్లు కట్టబెట్టారు. దీంతో ఎమ్మెల్యే, ఎంపీగా గెలవాలంటే కనీసం వంద కోట్లకు తక్కువ కాకుండా ఉండాలనే అన్ అఫిషియల్ రూల్ వచ్చేసింది. దీంతో కార్పొరేట్లు, డబ్బున్న ఆసాములు ముందు వరుసలోకి వచ్చారు. పేరున్న లీడర్లు సైతం ప్రత్యక్ష ఎన్నికలకు దూరమయ్యారు.

ప్రమాదకర కుట్ర? మనీ పాలిటిక్స్ ను పెంచి పోషించడం వెనకాల ఉన్న దాగున్న కుట్ర కోణం ప్రమాదకరంగా మారుతోంది. అప్పటివరకు రాజకీయాలను కొద్దో,గొప్పో ప్రభావితం చేసిన బీసీలు,కొన్ని కులాలు, బ్రాహ్మణులు, వైశ్యులు కూడా మనీ పాలిటిక్స్ తట్టుకోలేక రాజకీయాలకు దూరమవుతున్నారు. నైరాశ్యంలో పడిపోతున్నారు. ఓటర్లుగా మాత్రమే మిగిలిపోతున్నారు. అదే సమయంలో మూడు శాతం కూడా లేని వారు పుట్టగొడుగుల్లా నేతల అవతారం ఎత్తుతున్నారు. అదే పంథా నిజానికి గెలుపును డబ్బే నిర్ణయిస్తుందనుకుంటే కేసీఆర్ ఓడిపోవడానికే ఆస్కారం ఉండదు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ ఎస్ అభ్యర్థులతో పోలిస్తే గెలిచిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పెట్టిన ఖర్చెంత? ప్రజల సెంటిమెంట్ ను అర్థం చేసుకోకుండా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కూడా అదే పనిచేసింది. పార్టీ లైన్ లో ఉన్న వారిని కాకుండా నోట్ల కట్టలున్న వారిని ఆయా పార్టీల నుంచి తీసుకొచ్చి మరీ టికెట్లు ఇచ్చింది. దీనిని ఏమనాలి. కేసీఆర్ అయినా, రేవంత్ అయినా తమవారి ప్రయోజనాల కోసమే పనిచేస్తున్నారన్నది రూఢీ అవుతున్నది. బీసీలు స్వయం ప్రకాశం కావాలో ఈ తరుణంలో బీసీలు ఏం చేయాలన్న ప్రశ్న ఉదయిస్తోంది. నిజానికి డబ్బును బూచిగా చూపుతూ రాజకీయాలు చేస్తున్న వారి కుట్రను చీల్చి చెండాడాలి. 60 శాతం ఉన్న బీసీలు స్వయం ప్రకాశవంతం కావాలి. టికెట్ ఇవ్వకపోతే రెబల్ గా దిగే సాహసం చేయాలి. అన్ని నియోజకవర్గాల్లో బీసీ అభ్యర్థి ఉండేలా చూసుకుందాం. కులాలకు అతీతంగా బీసీ సమాజం మొత్తం ఐఖ్యంగా వారి వెనకాల నిలబడదామని ప్రతిజ్ఞ చేద్దాం. మన ఓటు మనమే వేసుకుందాం. మనీ పాలిటిక్స్ ను ఖతం చేద్దాం. ఈరోజు హైదరాబాద్ ఆఫీసులో

ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు నందగోపాల్ మరియు రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## కష్టసుఖాలను అనుభవించాలని గుర్తు చేసేదే ఉగాది పండుగ...!



పట్టణ ప్రజలకు క్రోధినామ సంవత్సర శుభాకాంక్షలు.

జె.ఎస్.ఎస్.యూనియన్ వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు : వొడ్యాల వేణు.

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఏప్రిల్ - 08 (అక్షరం న్యూస్):

వేములవాడ,......క్రోధినామ తెలుగు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని వేములవాడ పట్టణ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ జర్నలిస్టుల సంక్షేమ సంఘం యూనియన్ వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వొడ్యాల వేణు ఒక ప్రకటన విడుదల చేశారు. ఉగాది పచ్చడి షడ్రుచుల సమ్మేళనమే ఈ ఉగాది పండుగ అని,జీవితంలో వచ్చే కష్టసుఖాలను అందరూ అనుభవించాలని గుర్తు చేసేదే ఉగాది పచ్చడి అని,హిందూ పురాణాల ప్రకారం ఉగాదిలో "ఉగా" అంటే నక్షత్ర గమనం అని, ఈ గమనం "ఆది" అంటే ఉగాది నుండే ప్రారంభమవుతుందని పురాణాల ప్రకారం వెల్లడవుతుందని పట్టణ ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలను తెలిపారు.


## కస్తూర్బా పాఠశాలలో ముందస్తు ఉగాది సంబరాలు



ఓదెల/ పెద్దపల్లి ఏప్రిల్ 08 (అక్షరం న్యూస్) ఓదెల మండల కేంద్రంలో కస్తూరిబా పాఠశాలలో పాఠశాల ప్రత్యేక అధికారి కే జ్యోతి ఆధ్వర్యంలో ఉగాది పండగ సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఉగాది పచ్చడి ఉగాది బూరెలు చేసి పిల్లలకు అందించారు ఈ సందర్భంగా ఎస్ ఓ జ్యోతి మాట్లాడుతూ ఉగాది పర్వదినాన ముందస్తుగా ఉగాది సంబరాలు చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని ఉగాది పచ్చడి తీపి పులుపు కారం ఉప్పు వగరు చేదు కలిసి పంద్రుచుల సమ్మేళనం సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను కష్ట సుఖాలను సమయమానంతో స్వీకరించాలన్న సందేశాన్ని ఈ పచ్చడి ఇస్తుందని ఈ పచ్చడి కొరకు చెరుకు రసం అరటి పళ్ళు మామిడికాయలు వేప పువ్వు చింతపండు జామకాయలు బెల్లం వాడతారని అన్నారు ఈ కార్యక్రమంలో జ్యోతి తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ సర్కార్ పాలన భేష్ అంటున్న ప్రజలు

- ప్రెస్మీట్ లో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్



మెదక్ బ్యూరో/ నర్సాపూర్/ ఏప్రిల్ 08(అక్షరం న్యూస్):

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు అని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ నర్సాపూర్ ప్రెస్మీట్ లో పేర్కొన్నారు. మా ప్రభుత్వంలో మేము ఇచ్చిన నలుగు గ్యారంటీలు అమలు చేశాం త్వరలో మిగిలిన హామీలు కుడా అమలు చేస్తామన్నారు. రైతుల పట్ల మొసలి కన్నీరు కరుస్తూ దొంగ దీక్షలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులకు ప్రజలే బుద్ధి చెబుతారు అన్నారు. పదవీ అధికారంలో ఉన్నప్పుడు హరీశ్ రావుకు ప్రజలు గుర్తు రాలేదా, రైతులను మోసాం చేశానన్న పశ్చాత్తాపం కేసీఆర్ కు లేదు. 2014లో కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయలేదు. 2017లో రైతులకు బేడీలు వేసింది మీరు కాదా...వర్షాభావం వల్ల ఏర్పడిన కరువుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కరువు వచ్చిందని ప్రజలకు బూటకపు మాటలు చెబితే ప్రజలు నమ్మే స్థితిలో లేరు.కెసిఆర్ ఇంజినీర్ తెలివితో నిర్మించిన మేడిగడ్డ ప్రాజెక్టు నాణ్యత లోపంతో గేట్లు కుంగిపోతే అందులోని నీటిని సముద్రంలోకి విడిచి కరువులో భాగస్వాములైనారు. ప్రజల్లో ఆదరణ కోల్పోయిన బిజెపి బిఆర్ఎస్ నేతలు రోడ్డున పడ్డారు. మెదక్ జిల్లా వెనుకబడడానికి కారణం మాజీ మంత్రి హరీష్ రావు గారు మెదక్ జిల్లా నిధులను సిద్దిపేటకు తీసుకువెళ్లారన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్ నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ నర్సాపూర్ మండల అధ్యక్షులు మల్లేశం రుస్తుంపేట్ ఎంపిటిసి అశోక్, నర్సాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్ మెదక్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ రామా గౌడ్ నర్సాపూర్ మండలం ఉపాధ్యక్షులు నర్సింలు, విజయ్ కుమార్, నాగేష్, మల్లేష్ యదవ్ తదితరులు పాల్గొన్నారు

## నూరు శాతం ఓటింగ్ లక్ష్యం...

- రాష్ట్ర%శీ% లో పోలింగ్ లో మొదటి స్థానం లో ఉండాలి
- ప్రజలకు ఓటు పై అవగాహన కల్పించాలి
- తక్కువ పోలింగ్ నమోదైన కేంద్రాలను గుర్తించాలి
- తక్కువ పోలింగ్ నమోదు గల కారణాలను గుర్తించాలి
- కళాజాత ద్వారా గడప గడపకు ఓటర్ పై అవగాహన కల్పించాలి
- ఎన్నికల సంఘం ప్రజలు ఓటు వేయడానికి అన్ని అవకాశాలు కల్పిస్తుంది
- స్వీప్ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో ఓటరు అవగాహన చైతన్య రథం జండా ఊపి ప్రారంభించిన మెదక్ జిల్లా పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ బ్యూరో, ఏప్రిల్ 08(అక్షరం న్యూస్ ):

మెదక్ జిల్లాలో నూటికి నూరు శాతం ఓటింగ్ లక్ష్యంగా ,

సాధారణ ఎన్నిక లో బాగంగా స్థానిక కలెక్టర్ కార్యాలయం లో ఓటరు చైతన్య రథం ను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మెదక్ పార్లమెంటు రిటర్నింగ్ అధికారి ,జిల్లా కలెక్టర్ మాట్లాడుతూలో పార్లమెంట్ నియోజక వర్గ%శీ% లోని ఓటరు చైతన్య రథం వచ్చి ప్రచారం చేస్తుందని .100 శాతం ఓటింగ్ లక్ష్యం గా ప్రచారం చేస్తుందని తెలిపారు."నేను కచ్చితంగా గా ఓటు వేస్తాను "అనే నినాదం తో ప్రజలు అందరూ ఓటింగ్ లో భాగస్వామ్యం కావాలని పిలపునిచ్చారు ,ఓటరు చైతన్య రథం జిల్లా లో కూడళ్లు,మార్కెట్స్, బస్ స్టాండ్ లు, జాతర లు ,షాపింగ్ మాల్స్, కాలనీ లో తండ ల లో ప్రచారం చేస్తుందని , తెలంగాణ సంస్కృతిక శాఖ కళా కారులు అట పాట లతో ప్రజలకు చైతన్యం కల్గించాలని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎన్నిక అధికారి మరియు అదనపు కలెక్టర్ లు వెంకటేశ్వర్లు, డిఆర్డిఏ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య డి డబ్ల్యూ ఓ బ్రహ్మాజీ ,జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎలక్షన్ సూపర్డెంట్ హర్దీప్ సింగ్ ,కళా కారులు ,తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే ఉన్నత లక్ష్యం సాధ్యం



మంగపేట/నాగారం వెంకటాపురం/ఏప్రిల్ 8/అక్షరం న్యూస్:-

విద్య ద్వారానే ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవడం సాధ్య మవు తుందని ములుగు ఏటిడిఓ దేశి రామ్ అన్నారు.టి.టి డబ్లు.ఆర్.ఈ.ఐ.ఎస్ నిర్వహిస్తున్న కాలేజీ ఆఫ్ ఎక్సలెన్స్ లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశం కొరకు..మండలంలోని లక్ష్మీనగరం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల పదవ తరగతి విద్యార్థులు 17 మంది అర్హత పరీక్ష వ్రాశారు. మొదటి విడత విడుదల చేసిన ఫలితాల్లో 11 మంది విద్యార్థులు బైపిసి గ్రూపు నందు పదిమంది,ఎంపీసీ గ్రూపు నందు ఒకరు సీటు సాధించారని అన్నారు.సోమవారం ఆశ్రమ పాఠశాలకు విచ్చేసిన ఆయన సీటు సాధించిన విద్యార్థులను అభినందించారు.సీఓఈ కాలేజీల్లో చేరిన విద్యార్థులకు అకాడమిక్ సిలబస్ తో పాటు ఐఐటి,నీట్,మరియు జాతీయ స్థాయిలో జరిగే పోటీ పరీక్షలకు సరితూగే శిక్షణను అందిస్తారని అన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. విద్యార్థులలోని జిజ్ఞాస,ప్రతిభను గుర్తించి నిబద్ధతతో ప్రత్యేక శ్రద్ధతో విద్యార్థులకు శిక్షణ అందించిన పాఠశాల అధ్యాపకుల బృందాన్ని ప్రశంసించారు.మిగిలిన విద్యార్థులకు రెండవ విడతలో సీటు లభిస్తుందని అన్నారు.ఐఐటి స్టడీ సర్కిల్ రాజేంద్ర నగర్ నందు ముగ్గురు,ఖమ్మం సిఓఈ నందు ఇద్దరు,వరంగల్ సిఓఈ నందు ఇద్దరు,దమ్మపేట సిఓఈ నందు ఇద్దరు, మెదక్ సిఓఈ లో ఒక్కరు,నల్గొండ సిఓఈ నందు ఒకరికి,విద్యార్థులకు,సీటు లభించిందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎస్ సావిత్రి,డిప్యూటీ వార్డెన్ కె నాగరాజు, ఉపాధ్యాయులు జి ఆనంద్ రావు,బి జుంకీలాల్, బి జాను,వి కుమారస్వామి,రమణారావు, రామ్మూర్తి,రామయ్య,బుల్లిబాబు, సత్యవతి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ కోసం ఏప్రిల్ 15లోపు ఫారం-12(డి) సమర్పించాలి

**అత్యవసర సేవల్లో పనిచేస్తున్న జిల్లా సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వినియోగం అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు**

మెదక్ బ్యూరో, ఏప్రిల్ 08(అక్షరం న్యూస్):

అత్యవసర సేవలో పనిచేస్తున్న సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కోసం అవకాశం కలిగి ఉండి, దానిని వినియోగించదల్చిన వారు ఏప్రిల్ 15 వ తేదీ లోపు నిర్ణీత ఫారం-12(డి) సమర్పించాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు తెలిపారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం నోడల్ ఆఫీసర్ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అత్యవసర సర్వీసులకు చెందిన వారికి ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించిందని అన్నారు. ఏప్రిల్ 15వ వ తేదీ లోపు రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో సమర్పించే ఫారం -12 (డీ)లను మాత్రమే పరిగణలోకి తీసుకుని పోస్టల్ బ్యాలెట్ కు అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు.

ఫారం -12 (డీ) దరఖాస్తులు నోడల్ అధికారి నుండి, రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల నుండి పొందవచ్చని, సంబంధిత నోడల్ అధికారుల నుండి,ఎన్నికల సంఘం పోర్టల్ నుండి కూడా డౌన్ లోడ్ చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తు చేసుకున్న వారు సంబంధిత ఆర్.ఓ కార్యాలయానికి వెళ్లి పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయాల్సి ఉంటుందన్నారు. ఈ మేరకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ప్రత్యేకంగా పోస్టల్ ఓటింగ్ సెంటర్ (పీవీసీ) అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఒకసారి పోస్టల్ బ్యాలెట్ కోసం నిర్ణీత ఫారం ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు వేసే అవకాశం ఇవ్వరని, ఓటరు జాబితాలో వారి పేరును పోస్టల్



బ్యాలెట్ కింద మార్కింగ్ చేయబడుతుందని అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు.

**అత్యవసర సేవలో పనిచేస్తున్న సిబ్బంది వీరే!**

అత్యవసర సేవలో పనిచేస్తున్న సిబ్బంది

కోసం ప్రత్యేకంగా నోటిఫికేషన్ కింద పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించబడింది... ఈ కేటగిరీలలో పనిచేస్తున్న సిబ్బంది ఎన్నికల రోజున విధులలో ఉండాల్సిన అవసరం ఉంటుంది అవి ఏవంటే వైద్య ఆరోగ్యశాఖ కింద వైద్యరంగంలో, ఏరియా హాస్పిటల్స్ లో పీహెచ్ సి లలో... పనిచేస్తున్న వారు.

అగ్నిమాపక శాఖ కింద పనిచేస్తున్న సిబ్బంది..

రోడ్డు రవాణా సంస్థలో పనిచేస్తున్న సిబ్బంది డ్రైవర్లు ,కండక్టర్లు, క్లీనర్లు..ఎన్నికల సంఘం చేత అనుమతించబడిన పాత్రికేయులు..

ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా/ పౌరసరఫరాల సంస్థల గిడ్డంగులలో పనిచేసే సిబ్బంది..

విద్యుత్ శాఖలో, సెస్ లో పనిచేస్తున్న సిబ్బంది, ఎయిర్పోర్ట్ అథారిటీ, దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియో, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, బిఎస్ఎన్ఎల్ మొదలైన సంస్థల్లో పనిచేసేటువంటి సిబ్బందికి ఆబ్సెంట్ ఓటర్స్ కింద ఎన్నికల సంఘం నిర్ధారించినది.

వారు పోలింగ్ రోజున విధుల్లో ఉండే అవకాశం ఉంటుంది, కాబట్టి వారికి పోస్టల్ ఓటింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. కావున ఆసక్తి కలిగిన వారు అన్ని రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయాలు, జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలోనూ, జిల్లా ప్రజా సంబంధాల అధికారి కార్యాలయంలోనూ , అలాగే సంబంధిత శాఖల జిల్లా అధిపతుల దగ్గర ఉంటుంది. అలాగే జిల్లా వెబ్సైట్లో కూడా అప్లోడ్ చేయడం జరిగింది.. దానిని తీసుకొని వారు దరఖాస్తు చేసుకున్నట్లయితే వారికోసం పోస్టల్ ఓటింగ్ సెంటర్లో ఓటు వేయడానికి ముందుగానే అనుమతించబడు తుంది...అత్యవసర సేవలో పనిచేస్తున్న సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కువినియోగం ఎక్కడంటే...

అత్యవసర సేవలో పనిచేస్తున్న సిబ్బంది

ఆర్డీవో ( రిటర్నింగ్ అధికారి) కార్యాలయంలో

పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవచ్చు. మూడు రోజులపాటు దీనికోసం ప్రత్యేకంగా ఒక పోలింగ్ కేంద్రం ఆర్డీవో కార్యాలయంలో తెరిచిపెట్టబడుతుంది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇట్టి పోలింగ్ స్టేషన్ ఓపెన్ చేసి పెట్టబడుతుంది. పోలింగ్ స్టేషన్ ఓపెన్ చేయబోయే మూడు రోజుల వివరాలను అన్ని పత్రికల ద్వారా,%ూణ% ల ద్వారా, వీలును బట్టి ఎస్ఎంఎస్ ద్వారా అత్యవసర సేవలో పనిచేస్తున్న సిబ్బందిలో పోస్టల్ బ్యాలెట్ కోసం నమోదు చేసుకున్న సిబ్బందికి తెలియజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మాజీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తోలకాలపై కొరడా..



ములుగు/నూగూరు వెంకటాపురం/ఏప్రిల్ 8/అక్షరం న్యూస్:- అనుమతులు లేకుండా అర్ధరాత్రి సమయంలో మండలంలోని గోదావరి పాయ చీలికల నుండి అక్రమంగా ఇసుకను తర లిస్తున్న అక్రమార్కు లపై రెవెన్యూ అధికారులు కొరడా జులి పించారు.రెవెన్యూ సిబ్బందిని రెండు ప్రత్యేక బృందాలుగా నియమించి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వారిపై నిఘా పెట్టారు.పక్కా సమా చారంతో సోమవారం ఉదయం ఒంటిగంటకు చొక్కాల ఉపనది నుండి ఇసుక తరలిస్తున్న 4 ట్రాక్టర్లను,ఒక మర యంత్రాన్ని పట్టుకున్నట్లు తహశీల్దార్ డి వీరభద్ర ప్రసాద్ తెలిపారు. అనంతరం వాటిని రెవిన్యూ కార్యాలయానికి తరలించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం బాధ్యులపై తగు చర్యలు తీసుకుంటామని ప్రకటించారు.రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటుకు ఎన్ఎంసీ (నేషనల్ మెడికల్ కౌన్సిల్) గ్రీన్ సిగ్నల్...

- **ఈ విద్యా సంవత్సరం 2024-25 నుండే తరగతులు ప్రారంభం...**



వరంగల్ జిల్లా/నర్సంపేట డివిజన్/ఏప్రిల్ 8 అక్షరం న్యూస్/ నేషనల్ మెడికల్ కౌన్సిల్ గుర్తించిన జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాల జాబితాలో రూరల్ ప్రాంతమైన మన నర్సంపేట ఉండడం ఎంతో గర్వకారణం. గతంలో ముందస్తు చూపుతో 250 పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని పూర్తిదశకు తీసుకురావడం వల్లే నేడు నర్సంపేటకు ఎన్ ఎం సి గుర్తింపుతో మెడికల్ కాలేజి ఏర్పాటుకు అనుమతులు. కేసీఆర్ ప్రభుత్వంలో మెడికల్ కాలేజీని మంజూరు చేపించినప్పుడు 100 సీట్లతో అనుమతులను తేవడం జరిగింది.కానీ నేడు 50 సీట్లతో ప్రారంభిస్తున్నట్లు పలు వార్తలు వినిపిస్తున్నాయి, తద్వారా భవిష్యత్తులో పీజీ సీట్ల అడ్మిషన్లలో వెనుకబడే అవకాశాలు ఎక్కువ.కొత్త ప్రభుత్వం వచ్చి 4 నెలలైన దీనిపై ఇప్పటివరకు ఒక్క సమీక్ష కూడా నిర్వహించిన దాఖలాలు లేవు.మెడికల్ కాలేజి వసతుల విషయంలో పూర్తి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే.కాబట్టి గతంలో 100 సీట్లు ఉన్నట్టే ఇప్పుడు కూడా 100 సీట్లతోనే తరగతులు ప్రారంభించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాముకాలేజి ఏర్పాటుకు తగు కృషి చేసిన జిల్లా యంత్రాంగం, స్థానిక కలెక్టర్, రాష్ట్ర వైద్యశాఖ అధికారులందరికీ నా కృతజ్ఞతలు.ఈ విద్యా సంవత్సరం నుండే తరగతులు ప్రారంభమవతున్న శుభవేళ, నర్సంపేటలో అభివృద్ధి వెలుగులు కోరుకుంటున్నాను

## ఓటరు నమోదు దరఖాస్తు సమర్పణకు ఏప్రిల్ 14 తుది గడువు

- **పెద్దపల్లి శాసనసభ సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ బి.గంగయ్య**



పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ -08 అక్షరం న్యూస్

ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవడానికి ఏప్రిల్ 14 తుది గడువని పెద్దపల్లి పార్లమెంటరి నియోజకవర్గం పెద్దపల్లి శాసనసభ సెగ్మెంట్ సహాయ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ బి.గంగయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 1, 2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ పేరును సరిచూసు కోవాలని, ఓటరు జాబితాలో తమ పేరు లేని పక్షంలో ఏప్రిల్ 14 లోగా ఎన్.వి.ఎస్.పీ పోర్టల్, ఓటర్ హెల్ప్ లైన్ పోర్టల్, ఫారం 6 నింపి ఏప్రిల్ 14 లోగా సంబంధిత బూత్ స్థాయి అధికారికి దరఖాస్తు అందజేసి ఓటు హక్కు పొందాలని, ఓటు హక్కు పొందిన ప్రతి ఒక్కరు రాబోయే పార్లమెంటు ఎన్నికలలో తమ ఓటు హక్కు ఉపయోగించుకోవాలని బి.గంగయ్య ఆ ప్రకటనలో పేర్కొన్నారు .

## ఆస్తి పన్నును చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించండి

- **పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్**



పెద్దపల్లిటౌన్ ఏప్రిల్ 08 అక్షరం న్యూస్

ఆస్తి పన్ను చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ విజ్ఞప్తి చేశారు 2024బి25 ఆర్థిక సంవత్సరం గాను ఆస్తి పన్ను వసూలు పట్టణాభివృద్ధి పై ఆయన సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలోని మున్సిపల్ పరిధిలో గల ఆస్తి పన్నులు చెల్లిస్తే తమ ఆస్తులపై హక్కులను కూడా పొందవచ్చని ఆయన తెలిపారు పట్టణంలో డ్రైనేజీ రోడ్లు శుభ్రత వీధి లైట్లు తదితర సమస్యలను తన దృష్టికి తెస్తే పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 31 లోపు తమ ఇంటి పన్ను చెల్లింపులో 5 శాతం రాయితీ ఉంటుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్

## మృతుని కుటుంబానికి అండగా విజ్జన్న యువసేన

- **50 కిలోల బియ్యం పంపిణి చేసిన అల్లం వినోద్ రెడ్డి**



పెద్దపల్లి టౌన్ ఏప్రిల్ 08 అక్షరం న్యూస్

ఎవరికి ఏ ఆపద వచ్చిన తాను ఉన్నానంటూ తోచిన సాయం అందిస్తూ అందరి మన్ననలు పొందుతున్న విజ్జన్న యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం వినోద్ రెడ్డి మరోసారి మానవత్వం చాటుకున్నారు.పెద్దపల్లి పట్టణానికి చెందిన పసుపునూరి చంద్రయ్య ఇటీవల అనారోగ్యం తో మృతి చెందారు. నిరుపేద కుటుంబం కావడం తో కాంగ్రెస్ నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్ విజ్జన్న యువసేన వ్యవస్థాపకులు అల్లం వినోద్ రెడ్డి కి సూచించ గా వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందించి మానవత్వం చాటుకున్నారు. సోమవారం కాంగ్రెస్ నాయకులు వారి కుటుంబానికి అందించడం జరిగింది. మల్లయ్య, బొడ్డుపల్లి శ్రీనివాస్ చంద్రయ్య అహ్మద్ తో పాటు పలువురు పాల్గొన్నారు

## మదర్ తెరిసా కాలేజీలో ముందస్తు ఉగాది వేడుకలు



పెద్దపల్లి రూరల్ ఏప్రిల్ 8 అక్షరం న్యూస్

మండలంలోని పెద్ద బొంకూరు మదర్ తెరీసా కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు కళాశాలలో విద్యార్థులు మామిడి ఆకుల తోరణాలతో అరటి ఆకులతో అలంకరించుకొని జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు షడ్రుచులతో ఉగాది పచ్చడి తయారు చేసి అన్ని విభాగ అధిపతులకు అందించారు.

కళాశాల డైరెక్టర్ అడవల్లి నవత గారు మాట్లాడుతూ ప్రజలందరూ మా టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థిని విద్యార్థులు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ ముందుగా ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ టి శ్రీనివాస్ గారు విభాగాధిపతి బూర్ల శ్రీనివాస్ గారు ఏవో పవన్ గారు మిగతా విభాగ అధిపతులూ రమేష్, వంశరాజ్, పద్మ,సవిత, మరియు శ్రీధర్ మిగతా విభాగ అధిపతులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎండల తీవ్రత దృశ్యా వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

- **ప్రతి పి.హెచ్.సి లో ఓఆర్ఎస్ ను అందుబాటులో ఉంచాలి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి: డా.శిరీష**



భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ ఏప్రిల్.08/ అక్షరం న్యూస్ బీ ఎండల తీవ్రత దృశ్యా వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ జేవీఎల్ శిరీష అన్నారు. సోమవారం జులూరుపాడు పబ్లిక్ హెల్త్ సెంటర్ ను సందర్శించి అక్కడికి వైద్యం కోసం వచ్చే రోగులతో వారికి అందుతున్న సౌకర్యాలపట్ల వారితో కాసేపు మాట్లాడి, అక్కడ వైద్య సిబ్బంది అందిస్తున్న వైద్యం పై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పబ్లిక్ హెల్త్ సెంటర్ సిబ్బంది హాజరు పట్టిక ను పరిశీలించారు. ఈసందర్భంగా డిఎం.హెచ్.ఓ డాక్టర్ శిరీష మాట్లాడుతూ ఎండల తీవ్రత దృశ్యా వైద్యులు ,వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని ,వడదెబ్బ కేసుల తీవ్రంగా పెరిగే అవకాశం ఉందని అందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, అలాగే ఓఆర్ ఎస్ స్టాక్ ను ఎల్లప్పుడూ చూసుకోవాలని ,ఎండ దెబ్బ నుంచి రక్షణ కోసం పి.హెచ్.సి పరిధిలోని ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. డిఎం.హెచ్.ఓ వెంట వైద్య అధికారులు ,పిహెచ్సి వైద్యులు ,వైద్య సిబ్బంది ఉన్నారు....

## అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు వేగంగా పూర్తిచేయాలి

- **మిషన్ భగీరథ పైప్ లైన్ పనుల పర్యవేక్షణ**
- **జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**




జనగామ జిల్లా /రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) ఏప్రిల్ 8:

అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు,సోమవారం రఘునాథపల్లి మండలంలోని ఎంపీపీఎస్ (స్టేషన్) పాఠశాలలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.

ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా గుర్తించిన పనులను పరిశీలించారు. పాఠశాలలో తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, కాంపౌండ్ వాల్, గేట్, తదితర మౌలిక సదుపాయాల గురించి ఆరా తీశారు. అలాగే ఈ పనులన్నీ 15 రోజుల్లోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కోమల్ల గ్రామ పంచాయతీ పరిధిలో గల మిషన్ భగీరథకు సంబంధించి ఎస్డీఎఫ్ కింద పైప్ లైన్ పనులను పరిశీలించారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. తాగునీరు ఇబ్బందులు లేకుండా సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రకారం అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా పంచాయతీ కార్యాలయంలో సంబంధించిన దస్త్రాలను తనిఖీ చేసి, అధికారులను వివరాలుఅడిగితెలుసుకున్నారు. అలాగే సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్, డీఈఓ రాము, రఘునాథపల్లి ఎంపిడిఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## టి ఎస్ ఆర్ టి సి బస్టాండ్ ఆవరణలో చలివేంద్రం ఏర్పాటు...!

**చలివేంద్రం నిర్వాహకులు శ్రీరామ వాటర్ ప్లాంట్. మరియు మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యుల బృందం.**



రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, ఏప్రిల్ - 08 (అక్షరం న్యూస్):

భక్తుల, ప్రయాణీకుల దాహార్తి తీర్చడానికి వేములవాడ ప్రధాన బస్టాండ్ నందు మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని శ్రీరామ వాటర్ ప్లాంట్ నిర్వాహకులు కత్రోజ్ అశోక్ అందించిన సహకారంతో సోమవారం రోజు ప్రారంభించారు.మండుతున్న ఎండల్లో ప్రయాణిస్తూ వచ్చి గొంతు తడుకోవాలంటే పలు దిక్కులు చూడాల్సిన అవసరం లేకుండా ప్రయాణం చేసి బస్సు దిగగానే దాహం తీర్చుకోవడానికి భక్తుల సౌకర్యార్థం మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని డిపో మేనేజర్ చేరాల మురళీకృష్ణ చేతుల మీదుగా ఏర్పాటు చేసినట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారు.డిపో మేనేజర్ మురళీకృష్ణ మాట్లాడుతూ మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు సేవలు అభినందనీయమని, అంగవైకల్యం గలవారికి బాస్ పాసులు ఇప్పించడం, బస్ స్టేషన్ నందు బేబీ ఫీఫింగ్ సెంటర్ ఏర్పాటుతో పాటు గత 3 సంవత్సరాల నుండి ప్రయాణీకులకు, భక్తులకు బస్టాండ్ నందు చలివేంద్రం ఏర్పాటు చేసి ఎంతోమంది దాహార్తి తీరుస్తున్న ట్రస్టు సేవలు అభినందనీయమని అన్నారు.ట్రస్టు సభ్యులు గొంగళ్ళ రవికుమార్ మాట్లాడుతూ గత 3 సంవత్సరాల నుండి ఎండాకాలంలో బస్ స్టేషన్ బయట చలివేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రయాణీకులకు, భక్తులకు మినరల్ వాటర్ అందించడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడానికి స్థలం కేటాయించిన డిపో మేనేజర్ మురళీకృష్ణ కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, గొంగళ్ళ రవికుమార్, పాత సంతోష్, ప్రతాప నటరాజు, అసిస్టెంట్ మేనేజర్ బి.వర్జిలాల్, పి ఆర్ ఓ. శ్రీనివాస్ యాదవ్, అంజి, శ్రీనివాస్, సూపరింటెండెంట్ సత్యనారాయణ, అకౌంటెంట్ శిరీష, ఆర్ ఎల్. రాజం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు ఎమ్మెల్యే : కూనంనేని



భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ ఏప్రిల్.08/ అక్షరం న్యూస్ : జిల్లా ప్రజలకు, అధికార యంత్రంగానికి, ఉద్యోగులకు, కార్మిక వర్గానికి కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలోకి అడుగెడుతున్న తెలుగు ప్రజలకు కొత్త ఏడాదిలో ఎలాంటి కష్టాలు రాకుండా సుఖ సంతోషాలతో గడపాలని, ప్రజల ఆశలు, ఆశయాలను నెరవేరాలి ఆకాంక్షించారు. విద్యార్థులు, యువకులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని ఈ లక్ష్యాల సాధనకు శ్రమించాలని సూచించారు.

## క్రోధి నామ సంవత్సరంలో ప్రజలందరికి మంచి జరగాలి : కొత్వాల



భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ ఏప్రిల్.08/ అక్షరం న్యూస్‌బీ తెలుగు సంవత్సరాధి ఉగాది క్రోధి నామ సంవత్సరంలో ప్రజలందరికి మంచి జరగాలని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. షడ్రుచుల ఉగాది పచ్చడిలోని తీపి, చేదు లాగానే జీవితం రంగులమయమవ్వాలని, ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో జీవనం సాగించాలన్నారు. తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రజలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అనుభవించాలని కొత్వాల అన్నారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో శ్రీసిద్ధార్థ్ మహంతికి సన్మాన కార్యక్రమం..

- ఏజన్సీలో తలసేమియా, సికిల్సెల్ రక్తహీనత నివారణకు సహకారం..



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏప్రిల్ 8 (అక్షరంన్యూస్)

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భద్రాచలం కార్యవర్గం శ్రీసిద్ధార్థ్ మహంతి మిల్లు మేనేజర్,ఐటిసి పీఎస్పిడి సారపాకకి పదోన్నతి పొంది వైస్ ప్రెసిడెంట్ అండ్ హెడ్ ఆఫ్ ప్రాజెక్ట్స్ ఐటిసి పిఎస్పిడి హైదరాబాద్కు బదిలీ అయిన సందర్భంగా సన్మాన కార్యక్రమాన్ని నేడు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఐ ఆర్ సి ఎస్ జిల్లా కోఆర్డినేటర్డా.ఎస్.ఎల్.కాంతారావు మాట్లాడుతూ పేద ప్రజలు, గిరిజన సంక్షేమం కోసం ఐఆర్సిఎస్ చేపట్టిన కార్యక్రమాలకు క్షయవ్యాధి నివారణ, అంధత్వ నివారణ కొరకు కంటి వైద్యశిబిరాల నిర్వహణకు శ్రీ సిద్ధార్థ్ మహంతి పూర్తి సహాయ సహకారాలు అందించారని కొనియాడారు. అలాగే తలసేమియా, సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిని గుర్తించడానికి రూ. 5 లక్షల విలువ గల 1800ల డయాగ్నస్టిక్ కిట్లను ఐటిసి అందించినట్లు డా. ఎస్ఎల్ కాంతారావు తెలిపారు. దీని వలన ఐఆర్సిఎస్ రక్త కేంద్రంలో ఉచితంగా తలసేమియా, సికిల్సెల్ వ్యాధి నిర్ధారణా పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అవే పరీక్షలు ప్రైవేట్ ల్యాబ్లలో చేయాలంటే రూ.2500లు ఖర్చవుతుందని తెలుపుతూ, ఈ కార్యక్రమాన్ని వచ్చే 5 సంవత్సరాలు కొనసాగించాలని ఆయన శ్రీసిదార్థ మహంతి గారిని కోరినారు. అనంతరం శ్రీసిదార్థ మహంతి మాట్లాడుతూ తలసేమియా, సికిల్సెల్ ఎనిమియా రక్తహీనత వ్యాధి ఏజన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అధికంగా ఉందని, దీనిని నివారించాల్సిన ఆవశ్యకత అందరి బాధ్యత అని, రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అందిస్తున్న ఉచిత సేవలను ఏజన్సీ ప్రజలు అందరూ వినియోగించుకోవాలని ఆయన కోరినారు. భవిష్యత్తులో పేద ప్రజలు, గిరిజనుల సంక్షేమం కొరకు, తలసేమియా, సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి నివారణ కొరకు నిర్వహించే రక్త పరీక్షలకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రానికి వ్యాధి నిర్ధారణ కిట్స్ అందజేయడానికి ఐటిసి పీఎస్పిడి తగు సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.ఎస్.ఎల్.కాంతారావు–ఐఆర్సీఎస్ జిల్లా కోఆర్డినేటర్, ప్రణవ్ శర్మ యూనిట్ హెడ్ ఐటిసి పీఎస్ పిడి లిమిటెడ్ సారపాక, పి.శ్యామ్ కిరణ్– జనరల్ మేనేజర్ హెచ్ఆర్, డి. చెంగల్రావు మేనేజర్ (హెచ్ఐర్), కార్యవర్గ సభ్యులు వై. సూర్యనారాయణ, జి. రాజారెడ్డి, ఎ.జగదీష్, డా. భానుప్రసాద్, డా.పి. రాజశేఖర్, పల్లంటి దేశప్ప, జి. కామేశ్వరరావు, బి. వెంకట్ రెడ్డి, డా.జి.వి.వి.సుదర్శన్రావు, అది ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకులు పంపిణీ



వ ం ు ల ం గ ్ ు / న ా గ ్ ా ర ్ ం
వెంకటాపురం/ఏప్రిల్ 8/అక్షరం న్యూస్:–

వాజేడు మండలం బొల్లారం గ్రామానికి చెందిన శ్యామల శ్రీకాంత్ అనే వికలాంగుడికి చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. వికలాంగుడి సహాయార్థమై సంస్థ అధ్యక్షులు చిడెం సాయి ప్రకాష్ దాతల సహకారంతో 25 కేజీల బియ్యం నెలకు సరిపడా నిత్యవసర సరుకులను సోమవారం అందించినట్లు తెలిపారు.గతంలో శ్రీకాంత్ కు చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో రెండు చక్రాల కుర్చీ అందించినట్లు శ్రీకాంత్ గుర్తు చేసుకున్నారు.తనకు సహకా రాన్ని అందిస్తున్న సాయి ప్రకాష్ కు దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

## కొత్త సంవత్సరంలో అభివృద్ధిలో మన జిల్లా రోల్ మోడల్ గా నిలవాలి

### జిల్లా ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు జిల్లా కలెక్టర్ డాక్టర్ : ప్రియాంక అల



భద్రాద్రి జిల్లా /పాల్వంచ /ఏప్రిల్.08 /అక్షరం న్యూస్ బీ జిల్లా ప్రజలకు కలెక్టర్ ప్రియాంక అల ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగువారి పండుగలన్ని చాలా అద్భుతంగా ఉంటాయని, వాటిలో ఉగాది పండుగ ఎంతో గొప్ప పండుగని చెప్పారు. ఉగాది పండుగ రోజున తీపి, పులుపు, చేదు, వగరు, ఉప్పు, కారంతో తయారు చేసిన పచ్చడిని ప్రజలు ఎంతో ఇష్టంగా తింటారని చెప్పారు. ఉగాది పచ్చడిలాగే మనిషి జీవితంలో ఎదురయ్యే కష్టాలు, సుఖాలు, ఆనందాలు, బాధలన్నిటికీ పచ్చడి ప్రతీక అని చెప్పారు. ఉగాది పేరులోనే యుగ ఆది అనే అర్థం ఉందని, అనగా ఈ ఏడాది ప్రారంభమని చెప్పారు. తెలుగువారికి ఉగాది పండుగతోనే సంవత్సరం ప్రారంభం అవుతుందని, సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి, చెడులను, కష్టసుఖాలను సమానంగా స్వీకరించాలనే సందేశాన్ని ఉగాది పచ్చడి మనకు తెలియజేస్తుందని ఆమె చెప్పారు. ప్రజలు సుఖ, సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని, అభివృద్ధిలో మన జిల్లా రోల్ మోడల్ గా, ఆదర్శంగా నిలవాలని ఆమె ఆకాంక్షించారు.

# వేసవిలో తాగునీటికీ ప్రజలు ఇబ్బంది పడొద్దు

- నీటి సరఫరాకు నూతన విధానాన్ని ప్రవేశపెట్టిన జిల్లా కలెక్టర్ ప్రియాంక ను అభినందించిన ముఖ్య కార్యదర్శి
- తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలి
- నీటి సరఫరాకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఆర్డబ్ల్యూఎస్ ముఖ్య కార్యదర్శి : సందీప్ కుమార్ సుల్తానియా



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ ఏప్రిల్.08/ అక్షరం న్యూస్‌బీ వేసవిలో తాగునీటికీ ప్రజలు ఇబ్బంది పడొద్దు అని పల్లెలు పట్టణాల్లో నీటి సరఫరాకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, ఆర్డబ్ల్యూఎస్ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తో కలిసి అశ్వాపురం మండలం, కుమ్మరిగూడెం మిషన్ భగీరథ ఇంటెక్ వెల్ సందర్శించారు. గోదావరి నీటిని నిల్వను పరిశీలించారు. ఇంటెక్ వెల్ నుంచి ఎంత నీటి సరఫరా జరుగుతుంది, మోటార్ల పనితీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రథం గుట్ట ట్రీట్మెంట్ ప్లాంట్ తీరును పరిశీలించారు. అనంతరం కుమ్మరిగూడెం ఐసోలేటెడ్ హ్యాబిటేషన్ సెంటర్లో నీటి సరఫరాను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అక్కడ గిరిజనులతో తాగునీరు అందుతుందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సోలార్ పంపు సమస్య తలెత్తినట్లయితే నీటి సరఫరా అంతరాయం కలుగుతుందని ముందస్తుగా కరెంటు మోటార్ అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.

**జిల్లాలో తాగునీటిపై తీసుకున్న ప్రణాళిక మరియు కార్యాచరణ అభినందనీయం**

ఐడిఓసి కార్యాలయ హాలులో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా తో కలసి మిషన్ భగీరథ, మున్సిపల్, నీటిపారుదల, రెవెన్యూ, పంచాయతీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులు జిల్లాలో ఉన్న నీటి లభ్యత,నీటి సరఫరా, తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సరఫరా పై అధికారులు పక్కా ప్రణాళికలతో సిద్ధం కావాలన్నారు. రహదారి మార్గం లేని హ్యాబిటేషన్లలో డబ్బాల ద్వారా నీటి సరఫరా చేయు నూతన విధానాన్ని ప్రవేశపెట్టిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ను అభినందించారు. జిల్లాలో తాగునీటిపై తీసుకున్న ప్రణాళిక మరియు కార్యచరణ అభినందనీయం అని తెలిపారు. జిల్లాలో నీటి లభ్యత ఉన్నదని దానిని ప్రణాళిక బద్ధంగా ఉపయోగించి, తాగు నీటికి సమస్యలు తలుత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదని, ఒక్క చుక్క నీరు కూడా వృధా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండల మరియు పంచాయతీ పరిధిలో నిరంతర పర్యవేక్షణ చేస్తూ సమస్యలు తలెత్తకుండా చూడాలని సూచించారు. హ్యాండ్ పంపులు, బోర్లు పైప్లైన్ మరమ్మత్తులు సత్వరం పూర్తి చేయాలని తెలిపారు. తాగునీటి సరఫరా పై వస్తున్న వ్యతిరేక వార్తలపై వెంటనే స్పందించి, పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు.

నీటి వనరులు లభ్యత లేని గ్రామాలలో రెండు రోజుల్లో బోర్లు వేయించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల జిల్లా అధికారులతో మాట్లాడుతూ తాగునీరు మరియు ఎస్డిఎఫ్ పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె జిల్లాలోని అన్ని మండలాలు, పంచాయతీలో ఎస్డిఎఫ్ పనుల పురోగతిపై వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు పురోగతిపై అసహనం వ్యక్తం చేశారు. అన్ని పనులను వారం లోగా పూర్తి చేసి సంబంధిత పనుల ఫోటోలను నివేదిక రూపంలో అందజేయాలని అధికారులను ఆదేశించారు. మండల మరియు పంచాయతీ ప్రత్యేక అధికారులు అందరూ ప్రతిరోజు తమ పరిధిలోని నీటి సరఫరా కేంద్రాలను తనిఖీ చేయాలని, క్లోరినేషన్ ప్రక్రియ పరిశీలించి రిజిస్టర్లో సంతకం చేయాలని ఆదేశించారు. నీటి వనరులు లభ్యత లేని గ్రామాలలో రెండు రోజుల్లో బోర్లు వేయించాలని ఎంపీడీవోలను ఆదేశించారు. మండల పంచాయతీ స్థాయిలో అధికారులందరూ నిరంతరం పర్యవేక్షణతో తాగునీటి సమస్యలను తలెత్తకుండా నిరంతరాయంగా నీటి సరఫ కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్, అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, మిషన్ భగీరథ ఈఎన్సి కృపాకర్ రెడ్డి, మిషన్ భగీరథ సీఈ శ్రీనివాస్, మిషన్ భగీరథ ఎస్సీ సదాశివకుమార్, డిఆర్డిఓ విద్యాచందన, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, జడ్పీ సీఈవో ప్రసూన రాణి, భూగర్భ జల శాఖ అధికారి బాలు, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్ అన్ని మున్సిపాలిటీల కమిషనర్లు, మిషన్ భగీరథ డీఈలు, ఏఈ లు, పబ్లిక్ హెల్త్, డిఈలు ఏఈ లు, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, మరియు అధికారులు పాల్గొన్నారు.

## బిజెపి తోనే దేశ సమగ్ర అభివృద్ధి సాధ్యం

- వరంగల్ బిజెపి ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్



జనగామ జిల్లా/ రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్) ఏప్రిల్ 8:

ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి కావాలనే సంకల్పంతో కార్యకర్తలు అంకిత భావంతో కృషి చేయాలని వరంగల్ ఎంపి బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండలంలోని నిడిగొండ గ్రామ పంచాయతీ పరిధిలోగల ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్లో సోమవారం జరిగిన రఘునాథపల్లి, లింగాలఘ ణపురం మండలాల బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి జిల్లా పార్టీ అద్యక్షుడు అరుట్ల దశమంత రెడ్డి అధ్యక్షత వహిం చారు, సమావేశానికి మాజీ ఎమ్మెల్యేలు దర్మారావు, రాజేశ్వర రావు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండె విజయరామ రావు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, ఏ రాజకీయ పార్టీ అయిన విజయపథంలో పయనించాలంటే కార్యకర్తల సమిష్టి కృషి అవసరమని, నేను కుడా కార్యకర్త స్థాయి నుంచే రెండు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయి ఇప్పుడు బీజేపీ వరంగల్ ఎంపి అభ్యర్థిగా ఎంపిక కావడం అదృష్టంగా భావిసు న్నానని అన్నారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు బొజ్జపల్లి సుభాష్, మండల పార్టీ అధ్యక్షుడు పుప్పాల వేణుకు మార్, వల్లాల ఉపేందర్, కల్పగూరి ప్రభాకర్, మంద వెంకటేషం, కావటి ముత్యాలు, వెంకట రెడ్డి, సంపత్, శ్రీకాంత్, వా సుదేవ రెడ్డి,ఆకుల రామచం ద్రం, బోళ్ల రాజకుమార్, రంజిత్, కోడెల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు

## గెలుపోటములను సమానంగా తీసుకోవాలి:

- తల్లాడ ఎస్సై బి. కొండలరావు




ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 8 (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం నూతనకల్ గ్రామంలో ఎన్ పి ఎల్ ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా జరుగుతున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి టోర్నమెంట్ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఎన్ .పి .ఎల్ టోర్నమెంట్ నిర్వాహకులు సలీం సుందర్ ఆధ్వర్యంలో జరిగిన సభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఈ సభలో తల్లాడ ఎస్సై బి. కొండలరావు, డాక్టర్ కళ్యాణపు రమేష్ లు మాట్లాడుతూ జీవితంలో గెలుపోటములను సమానంగా తీసుకోవాలని అనుకున్న లక్ష్యాన్ని పట్టుదలతో సాధిస్తే విజయం మీ సొంత అవుతుందని ఈ సందర్భంగా అన్నారు. అనంతరం ప్రధమ బహుమతి ద్వితీయ బహుమతి తృతీయ బహుమతులు సాధించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండలం పెంట్లం ఆచార్య టీం పెంట్లం, ద్వితీయ సుభాష్ లెవన్స్ టీం కొత్త మిట్టపల్లి, తృతీయ రామానుజవరం టీం లకు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ పి ఎల్ టోర్నమెంట్ నిర్వాహకులు సలీంసుందర్, ,వరికొల్లి రమేష్, కళ్యాణపు వెంకటయ్య,తెనాలి దినేష్, క్రీడాకారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జిగా ఎం ఏ హకీమ్...



మెదక్, బ్యూరో, హత్నూర, ఏప్రిల్,08( అక్షరం న్యూస్): సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం లోని నర్సాపూర్ నియోజకవర్గ మైనారిటీ విభాగం ఎన్నికల ఇన్చార్జిగా టిపిసిసి మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎం హకీమ్ ను నియమించిన ఎఐసిసి మైనారిటీ విభాగం జాతీయ నాయకత్వం ఉత్తర్వులు జారీ చేసింది ఈ సందర్భంగా ఎంఏ హకీమ్ మాట్లాడుతూ నాకు నర్సాపూర్ నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జిగా నియమించినందుకు ఏఐసిసి మైనార్టీ విభాగం జాతీయ అధ్యక్షులు ఇమ్రాన్ ప్రతాప్ రాష్ట్ర ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎం ఏ ఫహీం టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఏఐసీసీ మైనార్టీ విభాగం వైస్ చైర్మన్ తెలంగాణ ఇన్చార్జ్ ఫర్హాన్ హాజ్మీ మైనార్టీ విభాగం మెదక్ జిల్లా అధ్యక్షులు మజర్ అందరికీ ధన్యవాదాలు తనపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల లో భారీ మెజారిటీతో గెలిపించడానికి తన వంతు కృషి చేస్తానని ఒక ప్రకటనలు తెలిపారు.

## పారిశుద్ధ కార్మికుల జీతం లో చేతివాటం

### రాజేంద్రనగర్ సర్కిల్లో నేడు విజిలెన్స్ అధికారుల విచారణ




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 08/ అక్షరం న్యూస్ :

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో పని చేస్తున్న 21 మంది సీఎస్ గ్రూప్ కార్మికులకు న్యాయం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. మున్సిపల్ సర్కిల్ కార్యాలయంలో సీఎస్ కార్మికులకు చెల్లిస్తున్న వేతనాలలో అక్రమాలపై సోమవారం విజిలెన్స్ అధికారులు విచారణ జరిపించారు. ఈ సందర్భంగా వనంపల్లి జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో చీఫ్ సెక్రటరీగా సోమేష్ కుమార్ ఉన్న సమయంలో 21 మంది కార్మికులను విధుల్లోకి తీసుకున్నారని, వారితో పారిశుద్ధ్య పనులను చేయిస్తున్నారన్నారు. అయితే వారికి ఇచ్చే వేతనాలను తక్కువగా రూ.330 చెల్లిస్తూ రూ.290 కాజేస్తున్నారని తెలిపారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. జిహెచ్ఎంసిలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులకు బ్యాంకు ద్వారా వేతనాలు ఇవ్వాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలని, ఈఎస్ఐ, పిఎఫ్ కట్టని కాంట్రాక్టర్ కు బిల్లులు ఇవ్వకూడదన్నారు. ఐదు సంవత్సరాలు కార్మికులతో పని చేయించుకొని అనవసరంగా విధుల నుంచి తొలగిస్తున్నారని, జిహెచ్ఎంసిలో సంవత్సరాల నుండి లాంగ్ ఆఫ్ సేంట్ ఉన్న వారి స్థానంలో కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని ఏఐటీయూసీ తరపున డిమాండ్ చేశారు. అవినీతికి పాల్పడిన అధికారులపై కాంట్రాక్టర్లపై తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## అన్ని పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించిన రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ శశాంక్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 08/ అక్షరం న్యూస్ : రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం అన్ని పార్టీల నాయకులతో రాజేంద్రనగర్ తహశీల్దార్ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక్ మాట్లాడుతూ 10 – చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ కార్యాలయంగా రాజేంద్రనగర్ తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. ఈ నెల 10 వ తేదీ నుంచి హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. కలెక్టర్ రాజకీయ పక్షాలకు నామినేషన్ విధానంపై, ఎన్నికల ప్రవర్తన నియమావళి గురించి వివరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి, ఆర్డీవో, తహశీల్దార్, బీఆర్ ఎస్, ఎంఐఎం, కాంగ్రెస్, బీజేపీ, తెలుగుదేశం పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ ఇందులో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 08/ అక్షరం న్యూస్ : : మైలార్ దేవ్ పల్లి డివిజన్ మధుబన్ కాలనీలో డాక్టర్ అన్వర్, అలిమ్ పాషా, పాషా భాయ్ మైనారిటీ నాయకులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ పార్టీలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. మైనా రిటీ నేతలకు ఖర్జూర పండు తినిపించే ఉపవాస దీక్ష విరమింప చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ రంజాన్ పండుగను ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని పిలుపునిచ్చారు. రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దెట్కవ ప్రార్థనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ అధ్యక్షుడు ఆతావుల్ల, మాజీ అధ్యక్షుడు సనవుల్ల డివిజన్ అధ్యక్షుడు ప్రేమ్ గౌడ్, ఇతర మైనారిటీ నేతలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ పథకాలు అందరిని ఆకట్టుకుంటున్నాయి. : సామా ఇంద్రపాల్‌రెడ్డి




రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 08/ అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో ప్రజలంతా అభివృద్ధిని కోరుకుంటున్నారని అందుకే కాంగ్రెస్ వైపు చూస్తున్నారని సామా ఇంద్రపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎంఎం పహాడీ, జలాల్‌బాబానగర్, సులేమాన్‌నగర్ డివిజన్‌ల నుంచి సుమారు 200 మంది మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారిని సాదరంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం సామ ఇంద్రపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ గాలులు వీస్తున్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమాలను చూసి మహిళలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం అందరం కలిసికట్టుగా ముందుకు సాగుతామని సూచించారు.

## సిపిఎం ఆధ్వర్యంలో పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్షరం. ఏప్రిల్8, : నిరుపేద ముస్లింలకు రంజాన్ పండుగ సందర్భంగా టి ఎన్ ఆర్ ట్రస్టు వారి సౌజన్యంతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తాండ్ర నాగబాబు తోఫా పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ నిరుపేదలకు అండగా సిపిఎం పోరాడుతుందని అన్నారు,టి ఎన్ ఆర్ ట్రస్ట్ కూడా పేదలకు నిరంతరం సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు, నిరుపేద ముస్లింలకు పండుగ సందర్భంగా తోఫా పంపిణీ చేయడం సంతోషంగా ఉందని చెప్పారు, ఈ కార్యక్రమంలో సిపిఎం కొత్తగూడెం పట్టణ కార్యదర్శి లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, భూక్యా రమేష్,పట్టణ కమిటీ సభ్యులు డి వీరన్న,ఎస్ లక్ష్మి,బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు క్రోధినామ సంవత్సర శుభాకాంక్షలు జిల్లా ఎస్పీ : రోహిత్ రాజు




భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /ఏప్రిల్.08/ అక్షరం న్యూస్‌బీ జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు క్రోధినామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ తెలుగు నూతన సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలను నింపాలని మనస్పూర్తిగా ఆకాంక్షించారు. ఉగాది పచ్చడిలో ఉండే షడ్రుచులు లాగా ప్రతి ఒక్కరి జీవితంలో సుఖదుఃఖాలు ఉంటాయని, ఈ ఉగాది పండుగ మనకు సూచిస్తుందని తెలిపారు. తెలుగు వారందరూ ఆరంభ పండుగగా జరుపుకునే ఈ ఉగాది నుండి ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం వెల్లివిరియాలని మనస్పూర్తిగా ఆకాంక్షించారు.

## 11 వ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



హన్మకొండ జిల్లా /పశ్చిమ నియోజకవర్గం /11వ డివిజన్ /అక్షరం న్యూస్ :వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 11 డివిజన్ నుండి పలువురు బిఆర్ఎస్ నాయకులు, డివిజన్ అనుబంధ సంఘాల అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు పోతన నగర్ లో మడకట్ల సుకుమార్ నివాసంలో కందుల సృజన్ కాంత్ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికీ పార్టీ ఖండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించాడు.అనంతరం వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయకపోవడం, బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి మొన్నటి ఎన్నికల వరకు ప్రజలను మోస పూరిత మాటలతో మభ్యపెడుతూ కాలం వెల్లదీశారని అన్నాడు.పార్టీలో చేరిన కార్యకర్తలందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చాడు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కాంగ్రెస్ నాయకులు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రజాపాలన సాధ్యమని తెలిసి ఈ రోజు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నాడు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ముఖ్య నాయకులు, మెడకట్ల సుకుమార్, మహమ్మద్ రబ్బాని, గడ్డం రమేష్, బయ్య వెంకటేష్ వర్మ, చంద్రగిరి నాగార్జున, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ మొహమ్మద్ అజీజ్ ఖాన్, బిన్ని లక్ష్మణ్ కార్పొరేటర్లు చీకటి శారద ఆనంద్, సయ్యద్ రజాలి విజయశ్రీ,, మాజీ కార్పొరేటర్ సుంచు అశోక్, నాయకులూ నలుబోల సతీష్, సదానందం గారు, గన్నారపు కమల్ గారు,ఉమా గౌడ్ గారు, ఇల్లందుల సుభద్ర గారు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు

## కరీంనగర్ ఎంపీగా నన్ను గెలిపించండి

### మార్నింగ్ వాకింగ్ లో బిఆర్ఎస్ అభ్యర్థి బోయిన్పల్లి వినోద్ కుమార్ విస్తృత ప్రచారం



రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ ఏప్రిల్ 8 (అక్షరం న్యూస్): రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా నన్ను గెలిపించాలని బిఆర్ఎస్ అభ్యర్థి బోయిన్పల్లి వినోద్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని కాలేజీ గ్రౌండ్ మార్నింగ్ వాకింగ్లో ప్రజలతో మాట్లాడుతూ గతంలో కరీంనగర్ ఎంపీగా ఉన్నప్పుడు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని అన్నారు. ముఖ్యంగా హైదరాబాద్ నుండి సిద్దిపేట, సిరిసిల్ల, వేములవాడ, కరీంనగర్ వరకు రైల్వే లైన్ కొరకు 1952 లో బద్ద ఏల్లారెడ్డి మొదలుకొని ఎంతోమంది రైల్వే లైన్ కొరకు ప్రయత్నాలు చేశారని అన్నారు. గత పది సంవత్సరముల నుండి రైల్వే లైన్ కొరకు కృషిచేసి సిద్దిపేట వరకు పూర్తి చేశామని అన్నారు. సిద్దిపేట నుండి సిరిసిల్ల వరకు సంవత్సరమునర లోపల పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఇది ప్రజల చిరకాల వాంఛ సిరిసిల్ల పట్టణం నుండి చేనేత కార్మికులు బట్టల తయారీని బొంబాయి, సూరత్, భి ప్రాంతాలకు ఎగుమతి చేసుకోవడానికి వీలుంటుందని అన్నారు. భూ సేకరణలో నష్టం వచ్చిన కెసిఆర్ ను ఒప్పించి రాష్ట్ర ప్రభుత్వం 33% నష్టం భరించేలా కేంద్ర ప్రభుత్వానికి లెటర్ రాసి రైల్వే లైన్ కార్యక్రమం చేపట్టామని అన్నారు. గత బీజేపీ ఎంపీ బండి సంజయ్ ఏ మాత్రం అభివృద్ధి కానీ నిధులు కానీ తీసుకు రాలేదని మండిపడ్డారు. ప్రజలు గ్రామాలలో పట్టణాలలో వాడవాడలో చర్చ పెట్టాలని ఏ పార్టీ అభివృద్ధి చేసిందని చర్చించుకోవాలని సూచించారు. సిరిసిల్ల పట్టణములోని బతుకమ్మ ఘాట్, రైతు బజార్ లో వినోద్ కుమార్ తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విస్తృత ప్రచారం చేశారు.

## ఠాగూర్ విద్యాసంస్థల్లో ఘనంగా ఉగాది సంబరాలు..



### శుభాకాంక్షలు తెలిపిన కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్

ఖమ్మం/ వైరా ఏప్రిల్ 8 (అక్షరంన్యూస్)

వైరా స్థానిక ఠాగూర్ విద్యాసంస్థల్లో ముందస్తుగా ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ క్రోధి నామ సంవత్సరంలో ఉగాది సందర్భంగా విద్యార్థులకు గత 26 సంవత్సరాల నుండి విద్యాసంస్థల నిర్వహణకు సహకరిస్తున్న పెద్దలకు అన్ని రాజకీయ పార్టీ నాయకులకు అన్ని వర్గాల ప్రజలకు ముందస్తుగా రంజాన్, ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే కాలంలో అన్ని వర్గాల ప్రజలు ఆరోగ్యంగా, సంతోషంగా, సుఖంగా, ఉండాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ ఉగాది పచ్చడి మరియు స్వీట్లు పంచడం జరిగిందన్నారు. అన్ని వర్గాల ప్రజలకి ఉగాది శుభాకాంక్షలు, రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించినాయి. విద్యా సంవత్సరంలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, పీవో లింగారావు, అధ్యాపకులు మజీద్ ,వేణు ,నాగలక్ష్మి, లత, నరేంద్ర, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్ లేకుండా తిరిగే వాహనాలపై చీటింగ్ కేసులు నమోదు

### నెంబర్ ప్లేట్ లేకుండా , నెంబర్ ప్లేట్ టాంపర్ చేసినా చీటింగ్ కేసు నమోదు ట్రాఫిక్ ఎస్సై : నరేష్




భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /ఏప్రిల్.08/ అక్షరం న్యూస్‌బీ నెంబర్ ప్లేట్ లేకుండా , నెంబర్ ప్లేట్ టాంపర్ చేసి ఎవరైనా పట్టుబడితే చీటింగ్ కేసు నమోదు చేస్తామని ట్రాఫిక్ ఎస్సై నరేష్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ సూచనలతో జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో నెంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాలను సీజ్ చేసి అట్టి వాహనదారులపై చీటింగ్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సై నరేష్ తెలియజేసారు. కొత్తగూడెం ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన ఈ స్పెషల్ డ్రైవ్ లో నెంబర్ ప్లేట్లు లేని వాహనాలను సీజ్ చేయడం జరిగిందని , ఇందులో భాగంగా కొత్తగూడెం వన్ టౌన్, టూటౌన్, 3టౌన్, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలను నడుపుతూ పట్టుబడిన వారిపై చీటింగ్ కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. దొంగతనాలు, చైన్ స్నాచింగ్ లకు పాల్పడే నేరస్తులు నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలను ఉపయోగిస్తున్నారని, అట్టి నేరాల నియంత్రణ, చేధన కొరకు ఈ విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. కొత్తగూడెం పట్టణంలో నెంబర్ ప్లేట్లు లేకుండా గానీ,నెంబర్ ప్లేట్లు టాంపర్ చేసి గానీ ఎవరైనా పట్టుబడితే వారిపై చీటింగ్ కేసులను నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. నేరాల నియంత్రణకు పోలీసు వారు చేపడుతున్న చర్యలకు ప్రజలందరూ సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కావున ప్రజలంతా తమ వాహనాలకు నెంబర్ ప్లేట్లు సరైన పద్ధతిలో కచ్చితంగా ఉండేలా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## మంత్రి పొంగులేటి ఉగాది శుభాకాంక్షలు..



ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 8 (అక్షరంన్యూస్)

ఖమ్మం:తెలుగువారి నూతన ఏడాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని.. ఉభయ జిల్లాలు, రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ క్రోధి నామ సంవత్సరానికి .. సంప్రదాయబద్ధంగా స్వాగతం పలుకుదామని పేర్కొన్నారు. షడ్రుచుల ఉగాది పచ్చడిలోని తీపి, చేదు మాదిరిగానే.. కష్టం, సుఖం అనేవి జీవితంలో సహజమని తెలిపారు. కొత్త తెలుగు సంవత్సరంలో అంతా శాంతంగా సాగాలని, ప్రజలందరికీ మంచి జరగాలని, అంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. పంచాంగ శ్రవణం, ప్రత్యేక పూజలతో అందరూ ఉగాదిని ఆనందంగా జరుపుకోవాలని కోరారు.

## క్రోధి నామ సంవత్సరంలో అంతా మంచి జరగాలి..

- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- శీనన్న చేతుల మీదుగా ధూప దీప నివేదన అర్చక సంఘ పంచాంగం ఆవిష్కరణ ...
- అర్చకుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ..



ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 8 (అక్షరంన్యూస్)

ఖమ్మం: తెలుగువారి కొత్త ఏడాది అయిన

శ్రీ క్రోధి నామ సంవత్సరంలో అంతా మంచి జరగాలని, రాష్ట్రంతో పాటు దేశం మంచి దిశగా పయనించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఖమ్మంలోని ఎస్సార్ కన్వెన్షన్ లో జిల్లా ధూప, దీప నివేదన అర్చక సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ క్రోధి నామ సంవత్సర నూతన పంచాంగాన్ని ఆవిష్కరించారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. శ్రీ క్రోధి ఏడాది రౌద్రావతారంలో ఉంటుందని పండితులు చెబుతున్నారని.. చల్లగా సాగాలని, అందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నానని అన్నారు.

### సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తా..



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లి.. హైదరాబాదులో అర్చకులతో సమావేశం నిర్వహించి ప్రధాన సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. భగవంతుడికి, భక్తుడికి అనుసంధానకర్తగా ఉండే అర్చకులకు ఏ ఇబ్బంది రాకుండా చూసుకుంటామని అభయం ఇచ్చారు. అందరూ ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అర్చకులు మంత్రి పొంగులేటిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో...:లి వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, గిడ్డంగుల సంస్థ కార్పోరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ నేత బొర్రా రాజశేఖర్, ధూప, దీప నివేదన అర్చక సంఘం జిల్లా అధ్యక్షులు మునగలేటి రమేష్ శర్మ, కార్యదర్శి అన్నావజ్జుల ప్రసాద శర్మ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నం బొట్ల ఫణి కుమార శర్మ, కురుమేటి రామకృష్ణ శాస్త్రి, ఇంగువ సంగమేశ్వర శర్మ, నందుల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# 10న రఘునాథపల్లి మండల కాంగ్రెస్ విస్తృత సమావేశం



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఏప్రిల్ 8 :

రఘునాథపల్లి కాంగ్రెస్ మండల విస్తృత సమావేశం ఈనెల10న మండలంలోని నిడిగొండ లోని సత్యసాయి కన్వెన్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల సాయి సమావేశానికి టీపీసీసీ ప్రధానకార్యదర్శి, స్టేషన్ ఘనాపూర్ నియో జవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిర అధ్యక్షతన జరిగే సమావేశానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య హాజరవుతురని కావున మండలంలోనిప్రజా ప్రతినిధులు ,జిల్లా నాయకులు ,మండల నాయకులు ,గ్రామ పార్టీ అధ్యక్షులు ,అనుబంధ సంఘాల అధ్యక్షులు ,నాయకులు ,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

# హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో పేద ముస్లింలకు నిత్యావసర సరుకుల పంపిణీ



భద్రాద్రి జిల్లా/ చుంచుపల్లి /ఏప్రిల్.08/ అక్షరం న్యూస్‌బీ తిప్పనపల్లి గ్రామపంచాయతీ లోని మహమ్మద్ నగర్ గ్రామంలోని నిరుపేద ముస్లిం లకు హెల్పింగ్ హాండ్స్ బోయినపల్లి సుధీర్ బాబు ట్రస్టు ద్వారా రంజాన్ పండుగను పురస్కరించుకుని నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. గత ఏడు సంవత్సరాలుగా ట్రస్ట్ ఆధ్వర్యంలో మహమ్మద్ నగర్ నందు నిత్యవసర సరకులు పంపిణీ చేయడం జరుగుతుందని, ట్రస్ట్ సభ్యులను ఎండి రజాక్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సురేష్ బాబు, రజాక్, రాజు, నాగభూషణం, కుమార్, గాలిబ్, రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

## వైరా నియోజకవర్గంలో మంత్రి పొంగులేటి పర్యటన..



ఖమ్మం/ వైరా ఏప్రిల్ 8 (అక్షరంన్యూస్)

వైరా : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వైరా నియోజకవర్గంలో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా వైరా మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో పణితి సైదులు తల్లి చనిపోయినందున వారి కుటుంబాన్ని, ఫిషరిష్ చైర్మన్ రహీంకు ఆపరేషన్ అయినందున అతన్ని పరామర్శించి ఓదార్చారు. ఏన్కూర్ మండలంలోని కేసుపల్లి గ్రామంలో శెట్టిపల్లి వెంకటేశ్వర్లు సోదరుని కుమారుడు చనిపోయినందున వారి కుటుంబాన్ని, కాలనీ నాచారంలో మాజీ ఎంపీపీ ముక్తి వెంకటేశ్వర్లు తండ్రి చనిపోయినందున వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. జూలూరుపాడు గ్రామంలో జరిగిన ముఖ్యనాయకుల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు మాలోతు రాందాస్ నాయక్, తెల్లం వెంకట్రావ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాయల నాగేశ్వరరావు, బొర్రా రాజశేఖర్, సూతకాని జైపాల్, గోసు మధు, లేళ్ల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంతమందిని జైల్లో పెడతారు?

- **యూట్యూబ్‌లో విమర్శలు చేసే ప్రతీ వ్యక్తినీ అరెస్టు చేస్తారా?**
- **స్టాలిన్ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు మండిపాటు**

న్యూఢిల్లీ,ఏప్రిల్8అక్షరంన్యూస్)

: సార్వత్రిక ఎన్నికల వేళ సోషల్ మీడియాలో రకరకాలైన విశ్లేషణలు వస్తుంటాయి. ఒక్కొక్కరు ఒక్కో పార్టీకి అనుకూలంగా మాట్లాడుతుంటారు. అయితే కొన్ని విశ్లేషణలు ఆయా పార్టీలకు నచ్చవు. దీంతో రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటుంటాయి. తమిళనాడు రాష్ట్రంలో చోటుచేసుకున్న ఘటనపై తాజాగా దేశ సర్వోన్నత న్యాయస్థానం అగ్రహం వ్యక్తం చేసింది. యూట్యూబ్‌లో విమర్శలు చేసే ప్రతీ వ్యక్తినీ అరెస్టు చేసుకుంటూ పోతే.. ఎన్నికల ముందు ఎంతమందిని జైల్లో పెడతారు? అంటూ స్టాలిన్ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు మండిపడింది. సోషల్ మీడియాలో విమర్శలు చేసే ప్రతి ఒక్కరినీ జైలుకు పంపడం సరికాదని జస్టిస్‌లు అభయ్ ఎస్ ఓకా, ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు వ్యాఖ్యానించింది. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో తమిళనాడుకు చెందిన యూట్యూబర్ దురై మురుగన్‌ను 2021 అక్టోబరులో పోలీసులు అరెస్టు చేశారు. ఆ తర్వాత అతడికి బెయిల్ మంజూరైంది. అయితే న్యాయస్థానం ఇచ్చిన స్వేచ్ఛను దుర్వినియోగం చేశాడన్న కారణంతో 2022లో మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్ అతడి బెయిల్‌ను రద్దు చేసింది. దీంతో మురుగన్ సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. మధ్యంతర బెయిల్ లభించింది. అప్పటి నుంచి అతడు బయటే ఉంటున్నాడు. ఈ క్రమంలోనే రెగ్యులర్ బెయిల్ రద్దును సవాల్ చేస్తూ యూట్యూబర్ దురై మురుగన్ దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం తాజాగా విచారణ జరిపింది. ఈ సందర్భంగా తమిళనాడు ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేసింది.

# ఇఫ్తార్ విందు సకల ఉద్యోగుల ఐకమత్యానికి నాంది..

- **ఉద్యోగులందరిని ఐక్యం చేయడమే తమ లక్ష్యం..**
- **ఐక్యంగా ఉంటేనే హక్కులను సాధించుకోవడం సులభతరం..**
- **తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (టీజీవో) రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు**



ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 8 (అక్షరంన్యూస్)

ఆత్మీయ ఇఫ్తార్ విందు ఉద్యోగుల ఐకమత్యానికి నాంది పలికిందని, ఉద్యోగులందరిని ఐక్యం చేయడమే తమ లక్ష్యమని, ఐక్యంగా ఉంటేనే హక్కులను సాధించుకోవడం సులభతరమౌతుందని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (టీజీవో) రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు అన్నారు.తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు వేలాద్రితో పాటు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మొదటిసారిగా ముస్లిం ఉద్యోగ సోదరులకు ఆదివారం సాయంత్రం ఖమ్మం నగరంలోని టీజీవో

భవనంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (టీజీవో) రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఏ. సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గం సభ్యులు మాట్లాడుతూ... పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిమ్ సోదర, సోదరీమణులు నెల రోజుల పాటు ఉపవాసదీక్షలు చేస్తున్న సందర్భంలో వారితో పాటు సకల ఉద్యోగులందరూ ఐకమత్యంగా ఏకతాటిపైకి వచ్చి సంఘటితంగా పనిచేసేందుకు గాను టీజీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఏర్పాటుచేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లాలోని ఉద్యోగులందరిని ఐక్యం చేయడమే తమ లక్ష్యమని చెప్పారు. రాష్ట్రంలోని మిగిలిన అన్ని జిల్లాల ఉద్యోగ సంఘాలు ఖమ్మం జిల్లా కమిటీని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అయన పిలుపునిచ్చారు. ఉద్యోగులందరం ఐక్యంగా ఉంటేనే మన హక్కులను సాధించుకోవడం సులభమౌతుందన్నారు.

టీజీవో రాష్ట్ర కార్యవర్గం ఎన్నికైన తరువాత తొలిసారిగా ఖమ్మం జిల్లాకు విచ్చేసిన సందర్భంగా ఖమ్మం జిల్లా నాయకత్వం, వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్సులు, మహిళా విభాగ అధ్యక్ష కార్యదర్సులు, రాష్ట్ర కార్యవర్గం కోశాధికారి ఉపేందర్ రెడ్డి, మహిళా ప్రతినిధి దీపారెడ్డి, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ జగన్ మోహన్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాదగిరి గౌడ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ రామకృష్ణ గౌడ్ ను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీజీవో అసోసియేట్ అధ్యక్షులు రమేష్ , జిల్లా కోశాధికారి శేషు ప్రసాద్, మహిళా అధ్యక్షులు ఉషశ్రీ, కార్యదర్శి సుధారాణి, జిల్లా కార్యవర్గ సభ్యులు నయీమ్ పాష, ఫిరోజి గణేష్, జినక వెంకన్న, జెవి రామకృష్ణ, కృష్ణారావు, హరికిషన్, పుష్పరాజ్, సాదిక్ ఆలీ, ఏవిఎన్ రాజు, నరేష్, మంజుల, విజయలక్ష్మి, రామమూర్తి, బాలాజీ, తమ్మిశెట్టి శ్రీనివాస్, సాంబయ్య, అయూబ్ ఖాన్,

నాగమణి, రమణ, సతీష్ రెడ్డి, విక్రమ్, నాగేశ్వరరావు, భద్రాద్రి జిల్లా టీజీవో అధ్యక్ష కార్యదర్సులు సంగం వెంకట పుల్లయ్య, విజయ్ కుమార్ లు, బానోతు దస్రు, కోశాధికారి కస్తాల వెంకటేశ్వర్లు, ఖాసీం, ఖమ్మం జిల్లా టీఎన్జీఓస్ నాయకులు కొణిదల శ్రీనివాసరావు, గుంటుపల్లి శ్రీనివాసరావు, పొట్టపింజర రామయ్య, గంగవరపు బాలకృష్ణ, తాళ్లూరి శ్రీకాంత్, హరికృష్ణ, జయపాల్, విజయ్ కుమార్, దుర్గా ప్రసాద్, ఆయుష్ ప్రకాష్, టీజీవో మాజీ ఉమ్మడి జిల్లా సమన్వయకర్త ఖాజామియా, ఖమ్మం జిల్లా మైనారిటీ ఉద్యోగుల సంఘం (ఆల్ మేవా) అధ్యక్షులు యాకూబ్ పాషా, ప్రధాన కార్యదర్శి మదార్ సాహెబ్, పాషా, జమీర్, మొహినుద్దీన్, తాజుద్దీన్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు భూక్యా నాయక్, ప్రభుత్వ డ్రైవర్ల సంఘం అధ్యక్షులు హకీమ్, సలీం, పంతులు, కోటేశ్వరరావు, ఖమ్మం జిల్లా ఉపాధ్యాయ సంఘాలైన యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జి. నాగమల్లేశ్వరరావు, కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు, రంజాన్, మహమ్మద్ అలీ, పిఆర్టియు జిల్లా అధ్యక్షులు వై. వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రంగారావు, మాజీ అధ్యక్షులు మధు, ఏపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. నాగిరెడ్డి, జిల్లా అధ్యక్షులు నాగేశ్వర రావు, కార్యదర్శి విజయ్, ఎస్టీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరకొండ సైదులు, సిపిఎస్ జిల్లా కార్యదర్శి చంద్రకంటి శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# యువతకోసం కొత్త చట్టం తీసుకొస్తాం..!

- **కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ**
- **నిరుద్యోగ యువతకు రాహుల్ గాంధీ హామీ**

సియో,ఏప్రిల్8((అక్షరంన్యూస్)

ఎన్నికల ప్రచారంలో భాగంగా.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మధ్యప్రదేశ్‌లోని సియోని జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా.. ఆయన మాట్లాడుతూ వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే.. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం.. ఎస్సీ, ఎస్టీ, వెనుకబడిన తరగతుల మహిళల ఖాతాల్లోకి ఏటా లక్ష రూపాయలను జమ చేస్తుందని రాహుల్ గాంధీ తెలిపారు. ఇదిలా ఉంటే.. లోక్ సభ ఎన్నికల్లో మండల స్థానం నుంచి సిట్టింగ్ ఎంపీ, కేంద్ర మంత్రి ఫగ్గన్‌సింగ్ కులస్తేపై కాంగ్రెస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఓంకార్‌సింగ్ మార్కమ్‌ను బరిలోకి దింపింది. ఈ క్రమంలో.. సియోని జిల్లాలోని ధనోరాలో రాహుల్ గాంధీ ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుద్యోగ యువతకు గ్యారెంటీ అప్రెంటీస్‌షిప్‌ను అందిస్తామని హామీ ఇచ్చారు. తమ మేనిఫెస్టోలో మూడు నాలుగు విప్లవాత్మకమైన చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ కేటగిరీలు, వెనుకబడిన తరగతులు, పేద కుటుంబాలకు చెందిన మహిళల బ్యాంకు ఖాతాలకు లక్ష రూపాయలను బదిలీ చేయడం వంటివి. ఈ విధంగా తాము ప్రతి నెలా మీ ఖాతాలకు వేల రూపాయలు పంపుతామని పేర్కొన్నారు. అంతేకాకుండా.. ఆశా, అంగన్‌వాడీ వర్కర్లకు చెల్లించే మొత్తాన్ని రెట్టింపు చేస్తామని మేనిఫెస్టోలో ఉంచామని రాహుల్ గాంధీ చెప్పారు.నిరుద్యోగ యువతకు రాహుల్ గాంధీ హామీల వర్షం కురిపించారు. దేశంలోని ప్రతి నిరుద్యోగ యువకుడు ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగంలో ఒక సంవత్సరం అప్రెంటిస్‌షిప్ పొందేలా తాము కొత్త చట్టాన్ని కూడా తీసుకువస్తామని తెలిపారు. ఆ సమయంలో వారికి జీతభత్యం అందిస్తామన్నారు. శిక్షణ పూర్తయ్యాక మంచి పనితీరు కనబరిస్తే అదే చోట ఉద్యోగం కల్పిస్తామని తెలిపారు. మరోవైపు.. కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత ఉద్యోగాల్లో కాంట్రాక్టు వ్యవస్థకు స్వస్తి పలికి, ప్రభుత్వ రంగంలోని 30 లక్షల ఖాళీలను భర్తీ చేస్తామని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. అంతేకాకుండా.. రైతులు తమ పంటలకు సరిపడా ఎంఎస్‌పి వచ్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం చట్టం చేస్తుందని, దీని కోసం వారు చాలా కాలంగా ఉద్యమిస్తున్నారని గుర్తు చేశారు. మరోవైపు.. ఆదివాసీలను తమ భూమి నుంచి నిర్మూలించి.. నీరు, అడవి, భూమిపై వారి మొదటి హక్కులను లాగేసుకోవడమే లక్ష్యంగా బీజేపీ ఉద్దేశపూర్వకంగా వారిని 'ఆదివాసీలు' అని కాకుండా 'అటవీవాసులు' అని పిలుస్తోందని రాహుల్ గాంధీ ఆరోపించారు.

# అభివృద్ధి కోసం ఓటెయ్యండి

- **మూడో సారి ప్రధానిగా మోడీ ప్రమాణ స్వీకారం చేస్తారు**
- **బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి**



హైదరాబాద్,ఏప్రిల్8(అక్షరంన్యూస్)

జూన్ 8 లేదా 9న మూడో సారి ప్రధానిగా మోడీ ప్రమాణ స్వీకారం చేస్తారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. దేశం కోసం ఓటెయ్యండి.. అభివృద్ధి కోసం ఓటెయ్యండి అంటూ ప్రజలకు ఆయన సూచించారు. భారత దేశ గౌరవాన్ని పెంచడం కోసం ఓటెయ్యాలన్నారు. మోడీ ప్రధాని అయ్యేవరకు దేశం ఎలా ఉండేది.? ఆలోచించాలన్నారు. మోడీ వచ్చాక దేశం ఎలా అభివృద్ధి చెందిందో ఆలోచించాలని పేర్కొన్నారు. పదేళ్లకు ముందు దేశంలో ఉగ్రవాదం, మత కల్లోలాలు ఉండేవి..మేము వచ్చాక బుల్డోజర్ ప్రభుత్వం వచ్చిందన్నారు. దేశంలో ఎటువంటి మార్పులు వచ్చాయో చూడాలన్నారు. గతంలో కీలు బొమ్మలాంటి ప్రధాని ఉండేవారని.. మోడీ ప్రధాని అయ్యాక ప్రపంచలో నంబర్ వన్‌గా అయ్యామన్నారు. పదేళ్లకు ముందు అన్ని వస్తువులు విదేశాల నుంచి వచ్చేవని.. మోడీ వచ్చాక చిన్న పిల్లల బొమ్మల నుంచి చంద్రయాన్ వరకు మనమే తయారు చేస్తున్నామన్నారు. రక్షణ శాఖ ఉత్పత్తులను ప్రపంచానికి ఎగుమతి చేస్తున్నామన్నారు. మన్మోహన్ సింగ్ పదేళ్లు పరిపాలించారని.. కాంగ్రెస్ హయాంలో పదిహేను రోజులకో కుంభకోణం జరిగేదని విమర్శించారు. వందల, వేల కోట్ల రూపాయలను కాంగ్రెస్ హయాంలో దోపిడీ చేశారని ఆరోపించారు. బీజేపీ పాలనలో ఒక్క రూపాయి దుర్వినియోగం చేయలేదన్నారు.బీజేపీ పుట్టిందే ఆర్టికల్ 370కి వ్యతిరేకంగా అంటూ ఆయన తెలిపారు. బీజేపీ చేసిన అభివృద్ధికి.. కాంగ్రెస్ చేసిన అభివృద్ధికి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆర్టికల్ 370తొలగిస్తామని చెప్పాం.. చేశామన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో జిన్నా రాజ్యాంగాన్ని తొలగించి.. అంబేద్కర్ రాజ్యాంగాన్ని తెచ్చామన్నారు. మళ్లీ జిన్నా రాజ్యాంగాన్ని తెస్తామని రాహుల్ గాంధీ చెప్తున్నాడని విమర్శించారు. లవ్ జీహాదిని చట్టపరం చేస్తామని చెప్తున్నారని ఆయన పేర్కొన్నారు. మీ ప్రభుత్వంలో.. పోలీస్ శాఖలో లవ్ జీహాదిని కాపాడే విభాగాన్ని ఏర్పాటు చేశారా అంటూ రేవంత్ రెడ్డిని ఆయన ప్రశ్నించారు. తలాక్ తలాక్ తీసేసి ముస్లిం ఆడబిడ్డలను రక్షించామన్నారు.

చట్టం రద్దుకు ముస్లింలు స్వాగతం పలికారన్నారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ మేనిఫెస్టో హిందూ వ్యతిరేక మేనిఫెస్టో. స్వాత్యంత్రం రాకముందు ఉన్న ఆలోచనతోనే కాంగ్రెస్ పార్టీ ఉంది. జీఎస్టీని రద్దు చేస్తాం.. కుంభకోణాలను ఎంకరేజ్ చేస్తాం అంటున్నారు. తెలంగాణకు అనేక హామీలని తుక్కుగూడ నుంచి రాహుల్ ఇచ్చారు. రాష్ట్రానికి మీరిచ్చిన గ్యారెంటీలు ఎంత వరకు అమలు చేశారు.. చెప్పండి.? రుణమాఫీ ఎంత వరకు చేశారు.? రేవంత్ రెడ్డి ఒక మాట ముందుకు వచ్చి చెప్పాడు. డిసెంబర్ లో రుణమాఫీ చేస్తామని చెప్పాడు. నిధులు ఎక్కడ నుంచి తెస్తావు రేవంత్ రెడ్డి చెప్పాలి.? ఎకరానికి 15వేలు ఎక్కడికి పోయినయ్.? మీ గ్యారంటీలు ఎక్కడికి పోయినయ్.? బస్సులల్ల తిరిగితే అన్నీ ఇచ్చాం అనుకోండి అంటున్నారు. ఆర్టికల్ 370 రద్దు చేస్తామని చెప్పారు.. చేశాం.. ఇది మోడీ గ్యారెంటీ. అనేక పోరాటాల తరువాత అయోధ్యలో రామ మందిరాన్ని కట్టుకున్నాం.. మోడీ హయాంలో రామ మందిరం పూర్తయ్యింది.. కాంగ్రెస్ పార్టీ సెక్యులరిజం పేరుతో హిందూ దేవాలయాన్ని ధ్వంసం చేశారు.. దేవాలయాన్ని ధ్వంసం చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ చూస్తూ కూర్చుంది.. అయోధ్య ఆలయాన్ని జవహర్ లాల్ నెహ్రూ అడ్డుకున్నాడు.. వల్లభాయ్ పటేల్ అయోధ్యను కాపాడుదాం అంటే నెహ్రూ ఆపాడు." అని కిషన్ రెడ్డి తెలిపారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే కాళేశ్వరం దెబ్బతిన్నది



- రైతులను రెచ్చగొట్టేందుకు సానుభూతి పొందేందుకు మాజీ సిఎం కేసీఆర్ రైతు దీక్షలు
- పంటలు పరిశీలన పేరుతో నటిస్తున్నారు..
- ప్రాజెక్టులు రీ డిజైన్ పేరుతో లక్షల కోట్లు దోచుకొని, నాణ్యత లోపంతో ప్రాజెక్టులు నిర్మించారని విమర్శించారు..
- రైతాంగం అర్థం చేసుకోవాలి.. రాష్ట్రంలో నీటి కొరత లేకుండా చేస్తాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**ఖమ్మం/ వైరా ఏప్రిల్ 8 (అక్షరంన్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో రాష్ట్ర రెవెన్యూ , గృహ నిర్మాణ, సమాచార శాఖ ల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ మే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. బి ఆర్ఎస్ ప్రభుత్వం లోనే కాళేశ్వరం ప్రాజెక్టు దెబ్బతిన్నది. ఆ పరిస్థితుల్లో నీటిని మొత్తం వేస్ట్ గా దిగువ ప్రాంతాలకు వదిలారు ఇప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే నీటి కొరత ఏర్పడిందని విమర్శిస్తున్నారు. రైతులను రెచ్చగొట్టేందుకు సానుభూతి పొందేందుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు దీక్షలు పంటలు పరిశీలన పేరుతో నటిస్తున్నారు. రైతాంగం అర్థం చేసుకోవాలి రాష్ట్రంలో నీటి కొరత లేకుండా చేస్తామని సాగర్ జలాలతో ఈ ప్రాంత చెరువులు కుంటలను నింపి త్రాగునీటి ఇబ్బందులను తొలగిస్తాం మనీ తెలిపారు గత టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పది సంవత్సరాల పరిపాలనలో రాష్ట్రం తీవ్రంగా దెబ్బ తిన్నది ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్లు దోసుకున్నారు. నీటి సమస్యపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఇది ఎప్పటికీ జరగదు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పేదల పక్షపాతి వారి సంక్షేమం కోసం ఎన్ని విధాలైనా కాంగ్రెస్ ప్రభుత్వం కష్టపడుతుంది వేసవికాలంలో వర్షాలు పడటం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు గుంపిస్తున్నారు వర్షాలు అనేవి ఎన్నికల కంటే ముందే వచ్చాయి వచ్చిన నీటిని ఆ ప్రభుత్వమే నదులు పాలు చేసింది నేటిని వృధా చేసిన అప్పటి ప్రభుత్వం రైతులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టులు రీ డిజైన్ పేరుతో లక్షల కోట్లు దోచుకొని నాణ్యత లోపంతో ప్రాజెక్టులు నిర్మించారని విమర్శించారు ప్రాజెక్టుల నిర్మాణంలో లోపం లేకపోతే స్టోరేజీ ఉన్న నీటిని ఎందుకు నదులు పాలు చేశారని విమర్శించారు. టిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి ఎన్ని కుప్పిగంతులు వేసిన రైతులు ప్రజలు నమ్మరని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరాలో లోపాలు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలి





- సందీప్ కుమార్ సుల్తానియా
- వైరా రిజర్వాయర్ ఇంటెక్ వెల్ సందర్శించి, నీటి లభ్యతను పరిశీలించిన సందీప్ కుమార్ సుల్తానియా, జిల్లా కలెక్టర్ గౌతమ్

**ఖమ్మం /తల్లాడ ఏప్రిల్ 8 (అక్షరంన్యూస్):** త్రాగునీటి సరఫరాలో నిర్వహణ లోపాలు లేకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల ప్రిన్సిపల్ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆర్డబ్ల్యుఎస్, ఇరిగేషన్, పంచాయతీ రాజ్ అధికారులతో త్రాగునీటి సరఫరాపై, ప్రిన్సిపల్ కార్యదర్శి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిట్ట చివరి ఆవాసం వరకు త్రాగునీరు అందేలా పటిష్ట కార్యాచరణ చేయాలన్నారు. పాలేరు వైరా, దుమ్ముగూడెం రిజర్వాయర్ లలో రాబోయే 3 నెలలకు సాయిపోనూ నీరు నిల్వ ఉందన్నారు. ప్రజలకు నీటిని సక్రమంగా సరఫరా చేస్తే, త్రాగునీటికై ఎటువంటి ఇబ్బందులు వుండవన్నారు. మోటార్లు అన్ని కండీషన్ లో ఉంచాలని, పైప్ లైన్ లలో ఎక్కడా లీకేజీలు లేకుండా చూడాలని ఆయన అన్నారు. ఏదేని కారణం చేత మిషన్ భగీరథ నీరు రాకపోతే, స్థానిక వనరులు ప్రత్యామ్నాయంగా సిద్ధంగా ఉంచాలన్నారు. బోర్ వేల్స్, హ్యాండ్ పంప్స్ అన్ని పనిచేయు స్థితిలో ఉండాలన్నారు. రిపేర్లు వస్తే, ఏమాత్రం ఆలస్యం చేయకూడదని, వెంట వెంటనే మరమ్మతులు చేయాలని ఆయన తెలిపారు. 3 నెలలు చాలా కీలక సమయమని, ఏమాత్రం అలసత్వం వద్దని ఆయన అన్నారు. సమస్య స్థానిక అధికారులకు ముందుగా తెలుస్తుందని, సమస్య పరిష్కారం వారిచేతిలోనే ఉంటుందని ఆయన తెలిపారు. త్రాగునీరు చాలా ప్రాధాన్యమని, డబ్బుకు ఎలాంటి ఇబ్బందులు లేవని ఆయన తెలిపారు. నిర్వహణ లోపాలతోనే సమస్యలు వస్తాయని, ప్రతి మనిషికి త్రాగునీరు అందాలని ఆయన అన్నారు. మండల, గ్రామ స్థాయి అధికారులు చాలా కీలకమని, గ్రామస్థాయి మౌళిక సదుపాయాలు మంచిగా ఉండాలని, అధికారులు రోజువారి పర్యవేక్షణ చేయాలని ఆయన తెలిపారు. క్షేత్ర సందర్శనలు చేయాలని, ఎక్కడ సమస్య వచ్చినా వెంటనే పరిష్కార చర్యలు తీసుకోవాలని అన్నారు. పాలేరుకు నాగార్జున సాగర్ నుండి 2 టీఎంసీ ల నీరు వచ్చిందని, అధికారులు కలిసికట్టుగా పనిచేసి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, నాగార్జున సాగర్ నుండి నీటి విడుదలకు కృతజ్ఞతలు తెలిపారు. అంచనాల మేరకు నీరు అందినట్లు ఆయన అన్నారు. నిర్వహణ లో లోపాలు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని ఆయన అన్నారు. సూచనల ప్రకారం చర్యలు చేపడతామని, త్రాగునీటికై జిల్లా ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడతామని కలెక్టర్ అన్నారు. అంతకుముందు ప్రిన్సిపల్ కార్యదర్శి, జిల్లా కలెక్టర్ తో కలిసి వైరా రిజర్వాయర్ ఇంటెక్ వెల్ సందర్శించి, నీటి లభ్యతను పరిశీలించారు. రిజర్వాయర్ లో 1.164 టీఎంసీ ల నీరు అందుబాటులో ఉన్నట్లు వారు తెలిపారు. మిషన్ భగీరథ కు రోజూ 0.00313 టీఎంసీ ల నీరు అవసరం ఉండగా, రాబోయే రోజులకు



త్రాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బంది ఉండదని అన్నారు. అనంతరం దానవాయిగూడెం చెక్ డ్యామ్ ను పరిశీలించారు. చెక్ డ్యామ్ వద్ద కావాల్సిన నీరు అందుబాటులో ఉందన్నారు. నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, జిల్లాలో త్రాగునీటి ఎద్దడి ఉండదని ఆయన తెలిపారు. ఈ సమీక్ష లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, మిషన్ భగీరథ ఇఎన్సి జి. కృపాకర్ రెడ్డి, మిషన్ భగీరథ సిఇ కె. శ్రీనివాస్, ఇరిగేషన్ సిఇ విద్యాసాగర్, డిపిఓ హరికిషన్, జెడ్పి సిఇఓ వినోద్, మిషన్ భగీరథ, ఇరిగేషన్, మునిసిపల్ ఇంజనీర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నారుగూడెంలో ఉపాధి పనులను పరిశీలించిన ఏపిడి, ఎంపీడీవో





**ఖమ్మం / తల్లాడ ఏప్రిల్ 8 ( అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సోమవారం ఏపీడి వెంకటపతి రాజు, తల్లాడ ఎంపీడీవో చంద్రమౌళి పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలకు పలు సూచనలు చేశారు. కొలతల ప్రకారం పనులు చేయాలని, అలా చేస్తే ప్రభుత్వం నిర్ణయించిన రేటు 350 వస్తాయన్నారు. కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగనీరు, నీడ కోసం తగు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కూలీలందరూ ఉదయాన్నే వస్తే కూలి అధికంగా వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఏపీవో కోటయ్య, టెక్నికల్ అసిస్టెంట్ రామకృష్ణ, గ్రామ కార్యదర్శి పీ. వేణు, ఫీల్డ్ అసిస్టెంట్ హుస్సేన్, పంచాయతి సిబ్బంది ఉన్నారు.

# యస్.బి.ఐ.టి.లో ఘనంగా ఇఫ్తార్ విందు..





**ఖమ్మం/తల్లాడ ఏప్రిల్ 8 (అక్షరంన్యూస్):** పవిత్ర రంజాన్ మాసంలో చేసిన ప్రతి త్యాగానికి 70 రెట్లు తిరిగి వస్తుందని ప్రవక్తలు బోధించినట్లు యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. స్థానిక కళాశాలలో సోమవారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు పలువురు ముస్లిం సోదరులను ఆహ్వానించి ప్రార్థనలో పాల్గొన్నారు. ప్రేమకు, సోదరభావానికి, త్యాగానికి ప్రత్యేకంగా చెప్పుకునే ఈ రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు చాలా నిష్టగా ఉపవాసాలు చేస్తారని, ఈ ఇఫ్తార్ విందులో భాగంగా వారితో కలసి పార్ధనలో పాల్గొనడం మనసుకి తృప్తి ని కలిగించిందని వారు తెలిపారు. ప్రవక్త మహమ్మద్ భోదనలను ఆచరణలో ఉంచుతూ, అందరితో సోదర భావంతో మెలుగుతూ, ప్రేమను పంచడంలో ముస్లిం సోదురులు ఆదర్శమని వారు తెలిపారు. ఈ నెలలో చేసిన త్యాగాలతో పేద ప్రజలకు అండగా నిలవడం చాలా గొప్ప విషయమని వారు అభిప్రాయపడ్డారు. ఎన్నో విషయాలలో ఈ పవిత్ర రంజాన్ మాసం చక్కని ఆదర్శవంతంగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా" జి. రాజ్కుమార్, వైస్ ప్రిన్సిపల్ డా" కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా" ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా" జె. రవీంద్రబాబు, డా" యన్. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యానికి ప్రత్యేక చొరవ: కమిషనర్ శరత్‌చంద్ర



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 08/ అక్షరం న్యూస్ :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ లో పారిశుద్ధ్యానికి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నామని కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. సోమవారం శానిటేషన్ పనులను ఆయన పరిశీంచారు. 3,15,16 డివిజన్లలో తడి పొడి చెత్త సేకరణను పరిశీలించి, శానిటేషన్ జవాన్లను 100 శాతం చెత్త సేకరించే విధంగా పనిచేయాలని సూచించారు. ప్రజలు రోడ్ల పైన చెత్త వేయకుండా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి మనమే పూనుకోవాలన్నారు. మన పర్యవరణాన్ని సంరక్షించుకునేందుకు తడి పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్, శానిటరీ జవాన్లు, స్యాట్ డ్రైవర్లు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో స్వీప్ కార్యక్రమం






**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 08/ అక్షరం న్యూస్ :** ఓటు అనే ఆయుధంతో మన నాయకత్వాన్ని నిర్దేశించుకోవచ్చని సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ (స్వీప్) నోడల్ ఆఫీసర్, బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. సోమవారం పార్లమెంట్ ఎలక్షన్ - 2024 స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఐ ఓట్ ఫర్ షూర్ కార్యక్రమంలో భాగంగా శంషాబాద్ మహిళా మండలి కార్యాలయంలో ప్రతీ ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని మహిళలతో, మెప్మా సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. అందులో భాగంగా మహిళందరిచే ఓటు వేసేలా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ కమీషనర్ సుమన్ రావు, స్వర్ణలత, టీఎంసీ శివకుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఆర్పీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఇఫ్తార్ విందు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 08/ అక్షరం న్యూస్ :** రంజాన్ మాసం పురస్కరించుకొని గండిపేట మండలం నార్సింగి గ్రామంలో ఆదివారం గ్రామంలోని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును పీవీకే ట్రాన్స్పోర్ట్ అండ్ రియల్ ఎస్టేట్ పత్తి విశాల్ కుమార్ (లడ్డు), రాజా సుమన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముస్లిం సోదరులకు పవిత్రమైన రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలతో అల్లాను స్మరిస్తారన్నారు. అటువంటి పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందుని ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం సోదర భావంతో విందును చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు.

## దామో షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ప్రారంభం



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 08/ అక్షరం న్యూస్ :** చిన్ననాటి నుంచే చదువుతో పాటు కరాటే వంటి ఇతర నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సినీ నటుడు డాక్టర్ సుమన్ అన్నారు. కోకాపేట్‌లో కరాటే మాస్టర్ గడ్డం విషాల్ దామో షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే అకాడమీని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పెద్దపులి కిషన్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ పేద మధ్యతరగతి కరాటే క్రీడాకారులకు ప్రోత్సాహకంగా రూ. లక్షను విరాళంగా ఇవ్వడం అభినందనీయమన్నారు. ప్రతిభ ఎక్కడ ఉన్నా, తెలిసిన వెంటనే గుర్తించి వారికి ఎల్లవేళల ప్రోత్సాహం, ఆర్థికంగా వెన్ను దన్నుగా నిలుస్తున్న జన హృదయ నేత పెద్దపులి కిషన్ అని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.?

## నీటి సమస్యలు తలెత్తకుండా కంట్రోల్ రూమ్, మానిటరింగ్ సెల్ ఏర్పాటు



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఏప్రిల్ 08/ అక్షరం న్యూస్ :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో నీటిసమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మున్సిపల్ కమీషనర్, సంచాలకులు ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ కార్యాలయములో కంట్రోల్ రూమ్, మానిటరింగ్ సెల్ ను ఏర్పాటు చేశామన్నారు. పట్టణ ప్రజలకు నీటి సరఫరాలో అంతరాయం కలిగితే జూనియర్ అసిస్టెంట్ కిష్టయ్యను సంప్రదించాలన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 9121106519 లో సంప్రదించాలని సూచించారు.

# లోక్ సభ ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు తీసుకోవాలి..





**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్**

**ఖమ్మం /తల్లాడ ఏప్రిల్ 8 (అక్షరంన్యూస్):** లోకసభ ఎన్నికల సజావు నిర్వహణకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. సోమవారం జిల్లా ఎన్నికల అధికారి, నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఖమ్మం లోకసభ నియోజకవర్గ 7 సెగ్మెంట్ల సహాయ రిటర్నింగ్ అధికారులతో నామినేషన్ సహాయక కేంద్రాల ఏర్పాటు, పోస్టల్ బ్యాలెట్, ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్, పోలింగ్ సిబ్బందికి రెండో విడత శిక్షణ, ఓటర్ నమోదు, ఇవిఎం స్ట్రాంగ్ రూంల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పన పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికలకు సబంధించి ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల మేరకు అన్ని ముందస్తు చర్యల్లో వేగం పెంచాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో విఐపి ఓటర్లను మార్క్ చేయాలని, విఐపి ఓటర్ నమోదు జాబితాలో లేనిచో వెంటనే నమోదుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వారిగా 18 - 19 సంవత్సరాల వయస్సు కలవారు 4 శాతానికి తక్కువ ఉంటే, దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి నమోదులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నెల 18 నుండి నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, నామినేషన్ లకు సంబంధించి సామాగ్రి, ఎలక్షన్ కమిషన్ నుండి నామినేషన్ ప్రింటెడ్ పత్రాలు మంగళవారం రానున్నాయని, ఇట్టి బ్లాంక్ నామినేషన్ పత్రాలు అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచాలన్నారు. సహాయక కేంద్రాన్ని ఏర్పాటుచేసి, పోటీచేసే అభ్యర్థి, ప్రపోజర్ల ఓటుహక్కు ఉన్నది లేనిది చూడడం, నామినేషన్ పత్రాల పూరింపు, జతచేయు పత్రాలపై అవగాహన కల్పించడం చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్లు, ఎలక్షన్ డ్యూటీ సర్టిఫికెట్, ఆబ్సెంటీ ఓటర్లు, 85 సంవత్సరాల వయస్సు దాటిన సీనియర్ సిటీజేన్లు, దివ్యా%శీ%గులు, ఎస్సెన్షియల్ సర్వేసెస్ లో పనిచేసే వారికి ఫారం 12, 12ఏ లు తీసుకోవాలన్నారు. ఎన్ఐసి పోర్టల్ నుండి ఎవరు, ఎక్కడ పనుచేయుచున్నది నివేదిక తీసుకొని, దాని ప్రకారం చర్యలు చేపట్టారు. గత ఎన్నికలో హెూమ్ ఓటింగ్ సౌకర్యం కల్పించిన వారికి తిరిగి కల్పించాలన్నారు. మే 3 నుండి హెూం ఓటింగ్ చేపట్టనున్నట్లు, దీనికి అన్ని చర్యలు చేపట్టాలన్నారు. సెగ్మెంట్లలో ఇవిఎంల భద్రపర్చుటకు స్ట్రాంగ్ రూంలు ఏర్పాటు చేయాలని, పోస్టల్ బ్యాలెట్లు భద్రపర్చడానికి మండల స్థాయిలో భద్రతతో కూడిన స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటుచేయాలన్నారు. సువిధ అనుమతులు నిర్ణీత కాలవ్యవధిలోగా



జారీచేయాలన్నారు. ఈ సమీక్ష లో శిక్షణ సహాయ కలెక్టర్ యువరాజ్, జెడ్పి సిఇఓ వినోద్, డిఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, కలెక్టరేట్ ఏవో అరుణ, పర్యవేక్షకులు మదన్ గోపాల్, సత్యనారాయణ, మీనన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన టెట్ పరీక్ష ఫీజు తగ్గించాలి

**-కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్న బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్**

**రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ ఏప్రిల్ 8 (అక్షరం న్యూస్):** పెంచిన టెట్ పరీక్ష ఫీజులను వెంటనే తగ్గించాలని బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రములో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రవి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష టెట్ 2024 కి సంబదించిన ఫీజులను పెంచడం పేద నిరుద్యోగ అభ్యర్థులకు అన్యాయం చేయడమే నని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన టెట్ నోటిఫికేషన్ గత నెల 27 నుంచి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం అయిందని ఈ సారి అప్లికేషన్ ఫీజులు భారీగా పెంచడం తో నిరుద్యోగుల పైన ఫీజు భారం మోపడమే అవుతుందని మండిపడ్డారు. టెట్ పరీక్ష ఫీజు గత ప్రభుత్వంలో 2021 లో 200 రూపాయలు 2022 లో 300 రూపాయలు గత ఏడాదిలో రెండు పేపర్లు గాను లో 400 రూపాయలు నిర్ణయించడం జరిగింది. ఈ సంవత్సరం నోటిఫికేషన్ లో ఒక పేపర్ కి దరఖాస్తు చేసుకుంటే వెయ్యి రెండు పేపర్లు కి దరఖాస్తు చేసుకుంటే రెండు వేల రూపాయలు చెల్లించాల్సి వస్తోందని అన్నారు. ఒకే సారి ఫీజు పెంచడం కారణంగా అభ్యర్థులు అనేక రకాలుగా ఆర్థిక సమస్యలతో గురి అవుతారని ప్రభుత్వం నిరుద్యోగుల పైన అప్లికేషన్ల పేరుతో వసూలు చేస్తున్నారు అని ఇలాంటి వైఖరి సరికాదు అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాక ముందు ఇచ్చినటువంటి హామీలు అమలుకు నోచుకోకవడం ప్రభుత్వం నిరంకుశ పాలనకు నిదర్శనం అని కాంగ్రెస్ ప్రభుత్వం



పోటీ పరీక్షలకు ఎలాంటి అప్లికేషన్ ఫీజులు వసూలు చేయమని ఎన్నికలలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ అప్లికేషన్ల ఫీజు పేరుతో భారీగా వసూలు చేయడం సిగ్గుచేటు అని నిరుద్యోగ యువతకు అన్యాయం చేయడమే అని అన్నారు. ప్రజా ప్రభుత్వం అంటే ఇదేనా అని ఫీజుల పేరుతో నిరుద్యోగుల పైన బారం మోపడమెన అని మండపడ్డారు. ఫీజులు 150%నుండి300% టెట్ పరీక్ష ఫీజుల పెంపు పై ప్రభుత్వం పునరాలోచన చేయాలి అని పెంచిన ఫీజులు తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్, నాయకులు రుద్రవేణి సుజిత్ కుమార్, గౌరీ రాకేష్, కోడం వెంకటేష్, సురా రంజిత్, పోతల వంశీ, ఒగ్గు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే దిశా నిర్దేశకులు.. వారి అండతో గెలుస్తా..





**- ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా..**
**- నామ జీవితం తెరిచిన పుస్తకం.. తాతా మధు**
**- రఘునాధపాలెం మండలం చిమ్మపూడి లో నామ నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ ఏర్పాటు చేసిన బీఆర్ ఎస్ ముఖ్య కార్యకర్తల ఎన్నికల సన్నాహక సమావేశంలో నామ నాగేశ్వరరావు , తాతా మధు**

**ఖమ్మం /తల్లాడ ఏప్రిల్ 8 (అక్షరంన్యూస్):** ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా.... బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు కంకణ బద్ధులై అందరూ కలిసి మెలిసి పని చేసి, తన విజయానికి కృషి చేయాలని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. రఘునాధపాలెం మండలం చిమ్మపూడి లో నామ విజయాన్ని కాంక్షిస్తూ ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశంలో నామ , ఎమ్మెల్సీ తాతా మధు తో కలిసి పాల్గొని మాట్లాడారు. తెలంగాణ గొంతుకై తెలంగాణ ప్రయోజనాలు సాధించేందుకు బీఆర్ ఎస్ ఎంపీ లు గెలిపించుకోవాల్సిన చారిత్రక అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ నుంచి బీజేపీ నుంచి గెలిచిన ఎంపీలు ఏనాడు జిల్లా గురించి గాని రాష్ట్ర ప్రయోజనాలు, రైతుల గురించి మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. కేంద్రం నల్ల చట్టాలు తీసుకొచ్చి, మీటర్లు పెట్టాలని చూస్తే కొట్లాడి అడ్డుకున్నానని అన్నారు. తనను గెలిపించి పార్లమెంట్ కు పంపి కేసీఆర్ కు అండగా నిలవాలని నామ కోరారు .జిల్లాలో రూ. 8వేల కోట్ల విలువైన రాష్ట్ర రహదారుల ను జాతీయ రహదారులుగా మార్చాను. వీటిలో కొన్ని ఇప్పటికే పూర్తి కాగా మరికొన్ని పురోగతిలో ఉన్నాయని చెప్పారు. పార్లమెంట్ లో రాష్ట్ర ప్రయోజనాలు కోసం కొట్లాడే సత్తా ఒక్క బీఆర్ఎస్ ఎంపీ లకే సాధ్యమని అన్నారు. కష్టకాలంలో కేసీఆర్ కు అందరం. మద్దతుగా నిలుద్దామని అన్నారు. మీ అందరి కృషి వల్లనే గతంలో మంచి మెజార్టీతో గెలిపించి పార్లమెంట్ కు పంపిస్తే ఉత్తమ పార్లమెంటేరియన్గా రాష్ట్రానికి పేరు తెచ్చానని అన్నారు. మళ్లీ ఇప్పుడు కూడా గెలిపిస్తే మరింత అభివృద్ధి ని సాధిస్తానని అన్నారు.

పార్టీ జిల్లా అధ్యక్షులు , ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ నామను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటే రాబోయే ఐదేళ్లు కార్యకర్తలకు, ప్రజలకు కొండంత అండగా ఉంటారని అన్నారు. నామ జీవితం తెరిచిన పుస్తకమని అన్నారు. నామ అజాత శత్రువు అన్నారు. అందరి వాడని, మంచి మెజార్టీతో గెలిపించుకోవడం ద్వారా కేసీఆర్ కు మద్దతుగా నిలవాలన్నారు .నామను గెలిపించుకుంటే గల్లీ నుంచి ఢిల్లీ దాకా అండగా ఉంటారని అన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో నామ నాగేశ్వరరావు గెలుపు మనందరి బాధ్యత అన్నారు. నామ అంటే పోరాట స్ఫూర్తి అన్నారు. ఎంపీ గా విభజన సమస్యలపైన, రాష్ట్రానికి రావసిన నిధులు, ప్రాజెక్టుల గురించి కొట్లాడి ఎన్నో సాధించారని అన్నారు.

పార్టీ నాయకులు గుత్తా రవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధు తో పాటు రఘునాధపాలెం మండల అధ్యక్షులు వీరూ నాయక్, నాయకులు తాళ్లూరి జీవన్, కుర్రా భాస్కర్ రావు, మద్దినేని వెంకట రమణ , హరిప్రసాద్ , మెంటెమ్ రామారావు, వెంకటేశ్వర్లు, దొంతు సత్యనారాయణ, గొర్రె శ్రీను, దేశిగాని నర్సయ్య, చెన్నబోయిన సైదులు,భద్రయ్య, కోటేశ్వరరావు, ముత్తయ్య, గంగిరెడ్డి విజయారెడ్డి,నామ సేవా సమితి నుంచి తాళ్లూరి హరీష్ తో పాటు చిమ్మపూడి, కోటపాడు, కోయచెలక, రేమిడిచెలక, పాపటపల్లి, జీకే బంజర తదితర గ్రామాల నాయకులు, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక ఉద్యమ నిధికి విరాళాల సేకరణ

**జ్యోతి నగర్ ఏప్రిల్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రామగుండం ఇండస్ట్రియల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎన్ టి పి సి ప్లాంట్ గేట్ 2 వద్ద కెవిపిఎస్ సామాజిక ఉద్యమ నిధి 3,398/-రూపాయలను కార్మికుల వద్ద నుండి సేకరించి, సిఐటియు జిల్లా కమిటీకి పంపించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ ఉద్యమ నిధి లో పాల్గొన్న నాయకులకు,సహకరించిన కాంట్రాక్ట్ కార్మికులకు యూనియన్ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శి గిట్ల లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్,నాయకులు కే రాజ్ కుమార్ , కే మల్లేష్, ఎండి యాకూబ్, సిహెచ్ పోచయ్య, కే శ్రీనివాస్, ఏ భూమయ్య, శ్రీనివాస్, బి వెంకన్న, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## వైరా ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేసిన మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు



**ఖమ్మం/ వైరా ఏప్రిల్ 8 ( అక్షరంన్యూస్):** వైరా ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు తెలియజేశారు. ఈ ఉగాది ప్రజలందరిలో సుఖశాంతులు ఆయురారోగ్యాలతో పాటు ఆర్థికంగా అన్ని కుటుంబాలు పురోగతి సాధించాలని కోరారు.

## ప్రముఖ యువ పారిశ్రామికవేత్త వివాహ వార్షికోత్సవం



**శంకరపట్నం/ కరీంనగర్/ ఏప్రిల్ 8 (అక్షరం న్యూస్):** శంకరపట్నం మండలం కేశవపట్నం ప్రముఖ యువ పారిశ్రామికవేత్త, యువనాయకుడు, మనసున్న ప్రధాత (శంకర్ బుక్ స్టాల్ )గాజుల శ్రీనివాస్-స్రవంతి 14 వ వివాహ వార్షిక మహెూత్సవం తన స్వగృహంలో ఘనంగా జరిగింది. ఈ వార్షిక మహెూత్సవానికి మండల పరిధిలోని ప్రముఖులు హాజరై జంటను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.

## కేంద్ర పోలీసు బలగాల కవాతు




**కరీంనగర్, తిమ్మాపూర్ ఏప్రిల్ 08 (అక్షరం న్యూస్):** తిమ్మాపూర్ మండలం మొగిలిపాలెం గ్రామంలో సాయంత్రం సిఐఎస్ఎఫ్ బలగాలతో స్థానిక ఎస్సై బెల్లం చేరాలు కవాతు నిర్వహించి ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై చేరాలు మాట్లాడుతూ..... ఎన్నికల నియమాలిని మండలంలో కట్టుదిట్టంగా అమలు చేశామని, నగదు,ఉచిత మద్యంపై ప్రత్యేక నిఘా ఉంటుందని,ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎన్ఫోర్మేంట్ జరుగుతుందని అన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా ఎవరు కూడా ఎలాంటి చర్యలకు దిగవద్దని,పట్టుబడితే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామన్నారు. సరైన ఆధారాలు లేకుండా 50వేల కంటే ఎక్కువ డబ్బులు తీసుకెళ్లినట్లయితే సీజ్ చేస్తామని తెలిపారు. అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు వ్యాపారం పెళ్లిళ్లు ఇతర అవసరాలకు డబ్బులు తీసుకెళ్తున్న వారు సరైన పత్రాలు చూపించాలన్నారు. ఎన్నికల కోడ్ కు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## రెడ్డి సంఘం ఆధ్వర్యంలో డైరెక్టర్ నాగిరెడ్డికి అభినందన సభ..



**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 8 (అక్షరంన్యూస్):** నీలాద్రి దేవస్థానం ఆలయ కమిటీ డైరెక్టర్ గా తల్లాడకు చెందిన దగ్గుల నాగిరెడ్డిని ఎన్నిక చేసిన సందర్భంగా రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం రెడ్డి సంఘం నాయకులు గువ్వల రామిరెడ్డి, కోటేరు వెంకటరెడ్డి, పగడాల లచ్చిరెడ్డి, దగ్గుల రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ శివుని భక్తునికి పదవి రావడం అభినందనీయమన్నారు. తాము కూడా ఆలయ అభివృద్ధికి తమ సంఘం నుంచి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు దగ్గుల బద్రారెడ్డి, నరాల వెంకటేశ్వర రెడ్డి, గోపాల్ రెడ్డి, దగ్గుల నరసింహారెడ్డి, దగ్గుల కరుణాకర్ రెడ్డి, ఆక్కుల హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు వారందరికి ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ రవిచంద్ర



**ఖమ్మం/ తల్లాడ ఏప్రిల్ 8 (అక్షరంన్యూస్):** శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలుగు వారందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు సంవత్సర ప్రారంభం శ్రీక్రోధి నామ ఉగాది పండుగ సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు,దేశవిదేశాలలో నివసిస్తున్న తెలుగు వారందరికి ఎంపీ రవిచంద్ర శుభాకాంక్షలు చెప్పారు. ఉగాది తెలుగు వారందరూ ఆనందంగా జరుపుకునే పండుగ అని తన సందేశంలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. ""శ్రీక్రోధి నామ సంవత్సర ఉగాది"" పండుగ ప్రజలందరిలో మరింత శాంతి, సామరస్యాన్ని పెంపొందించగలదని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షించారు.

## వరలక్ష్మికి నివాళులర్పించిన మంత్రి పొంగులేటి



**ఖమ్మం/ వైరా ఏప్రిల్ 8 (అక్షరంన్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి ఏడవ వార్డు కౌన్సిలర్ పణితి ఉషా సైదులు, నాగార్జున,తల్లి పణితి వరలక్ష్మి మరణించిన విషయం తెలుసుకున్న తెలంగాణ రెవెన్యూ, గృహ, సమాచార, శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వారి ఇంటికెళ్లి పణితి వరలక్ష్మి చిత్రపటానికి పూలమాలేసి నివాళి అర్పించారు. అనంతరం పణితి సైదులును మంత్రి పొంగులేటి ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్లి ,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పూవాళ్ళ దుర్గాప్రసాద్,రాయల నాగేశ్వరరావు తెలంగాణ రాష్ట్ర మార్కుఫైడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్,,మున్సిపల్ చైర్మన్ జైపాల్ వైరా మండల అధ్యక్షుడు శీలం వెంకట్ నర్సిరెడ్డి ,వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బీడీకే రత్నం,, మచ్చా బుజ్జి,దాసరి దానియేలు,కొణిజర్ల ఎంపీపీ గోస్ మధు,మిట్టపల్లి నాగి, సూర్యదేవర శ్రీధర్, చెరుకూరి కిరణ్, జలాధి రామకృష్ణ, పెద్దప్రోలు లక్ష్మయ్య, గన్నవరం కోటిరెడ్డి,శ్రీనమనేని తిరుపతిరావు,దొడ్డ పుల్లయ్య, మచ్చా రామారావు, బోళ్ల గంగారావు, జవ్వాజి నాగరాజు చల్లా సతీష్, పోటు మధు, వేముల రత్నాకర్, పోలా శ్రీనివాసరావు, కౌన్సిలర్ లక్ష్మీబాయి, కన్నెగంటి హుస్సేన్, నాంద్రు నాగరాజు, రాము, ధారా వెంకన్న , చెరుకూరి శ్రీనివాసరావు, సరిపుడి, కోటేశ్వరరావు, రేచర్ల వెంకటేష్ , కంద్రా శ్రీను, బిక్య, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకోవాలి





**- మంత్రి శ్రీధర్ బాబు**

**జ్యోతి నగర్ ఏప్రిల్ 8 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ఆధ్వర్యంలో పెద్దపల్లి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సభ గోదావరిఖని దుర్గా నగర్ లో సోమవారం జరిగింది. ఈ సభలో ముఖ్యఅతిథిగా మంత్రి శ్రీధర్ బాబు, ప్రధాన సలహాదారు హర్కర వేణుగోపాలరావు, ఎమ్మెల్యేలు విజయ రమణారావు,కొక్కిరాల ప్రేమ్ సాగర్, గడ్డం వినోద్,వివేక్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ హాజరయ్యారు. మంత్రివర్యులు శ్రీధర్ బాబు మాట్లాడుతూ ..నిరంతరం రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కోసం అనుక్షణం పరితపించే వ్యక్తి మన ప్రియతమ నాయకులు ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ని, ఆయన గెలుపొందింది మొదలు అటు అసెంబ్లీలోనే కాకుండా మంత్రివర్గ సభ్యులని మంత్రివర్యులను ముఖ్యమంత్రిని తదితర సంబంధిత అధికారులను రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కోసము పలుమార్లు పవర్ ప్లాంట్ గురించి అడిగిందే అడిగి మమ్మల్ని పట్టువదలని విక్రమార్కుడి లాగా నిరంతరం కార్య సాధన కోసమే కృషి చేస్తున్న వ్యక్తి ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ అని,అలాంటి నాయకుడు ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణను బలపరిచిందంటే ఆయన విజయం దాదాపు ఖరారు అయినట్లే అని అన్నారు. రేపు జరగబోయే ఎంపీ ఎలక్షన్లలో గడ్డం వంశీకృష్ణ భారీ మెజారిటీతో గెలవబోతున్నాడని అలాగే పెద్దపెల్లి ఎంపీ స్థానం కాంగ్రెస్ పార్టీదే అయితే రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి మరింతగా ఉపయోగపడనున్నది, అంతేకాకుండా పారిశ్రామిక ప్రాంతాన్ని టీ హబ్ గా, అలాగే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ గారి ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి అభివృద్ధి చెందుతుందని తెలిపారు.ప్రభుత్వ ప్రధాన సలహాదారు హర్కర వేణుగోపాలరావు గారు ఎమ్మెల్యేలు ప్రేమ్ సాగర్,వివేక్, వినోద్, విజయ రామణరావు మాట్లాడుతూ కాక వారసులు గడ్డం వంశీకృష్ణను భారీ స్థాయి మెజారిటీతో గెలిపించుకోవాలని ఈ సందర్భంగా వారి విజయం కోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఒక సైనికుడు లాగా పని చేయాలని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగినది. ఈ



కార్యక్రమంలో బాబర్ సలీం పాషా జనక్ ప్రసాద్ వెంకట్రావు మహంకాళి స్వామి బొంతల రాజేష్ పాతపల్లి ఎల్లయ్య పెద్దల్లి ప్రకాష్ కొలిపాక సుజాత అబ్దుల్లా కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులతో పాటు కార్పొరేటర్లు, సర్పంచులు మండల అధ్యక్షులు ఆయా విభాగాల అధ్యక్షులు మహిళా సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శంకరపట్నంలో వాహనాల తనిఖీలు చేసిన ఆర్టీఏ



**శంకరపట్నం/ కరీంనగర్/ ఏప్రిల్ 8(అక్షరం న్యూస్):** శంకరపట్నం జాతీయ రహదారిపై సోమవారం హుజురాబాద్ ఆర్టీఏ కంచి వేణు పలు వాహనాలను సీజ్ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహన యజమానులు,డ్రైవర్లు తమ వాహనాలకు సంబంధించిన త్రైమాసిక పన్నును సకాలంలో చెల్లించి అధిక పెనాల్టీల నుంచి మినహాయింపు పొందాలని సూచించారు.ఈ స్పెషల్‌డ్రైవ్‌లో సిబ్బంది నాగరాజ్,శ్రీకాంత్ పాల్గొన్నారు.

## చిరు వ్యాపారులు వారసంతను మార్కెట్లో విక్రయించాలి



**శంకరపట్నం/ కరీంనగర్/ ఏప్రిల్ 8 (అక్షరం న్యూస్ ):** శంకరపట్నం మండలం స్థానిక కేశవపట్నం లో ప్రతి సోమవారం నిర్వహించే వారసంతా ను ఎంపీడీవో నల్ల శ్రీవాణి సందర్శించారు.ఈ సందర్భంగా శ్రీవాణి మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా చింతగుంట గ్రామానికి చెందిన యువకుడు ఆర్టీసీ బస్సు ఢీకొనడంతోనడంతో మృతి చెందాడన్నారు.మండలంలో వారసంతకు మంచి ఆరాధన రావడంతో వీణవంక, హుజురాబాద్,సైదాపూర్, శంకరపట్నం,మానకొండూర్ తిమ్మాపూర్, కరీంనగర్ మండల పరిధిలోని చిరు వ్యాపారులు రోడ్డుకు ఇరువైపులా నిబంధనలను అతిక్రమించి కూరగాయలు పండ్లు విక్రయించుతుండడంతో ఇలాంటి సంఘటనలు పునావరావృతం కాకుండా గ్రామపంచాయతీ సిబ్బంది,పోలీస్,ఆర్టీసీ సిబ్బందితో వారసంతను బస్టాండ్ వెనకాల్లో గల మార్కెట్ ప్రాంతానికి మార్చారు.గ్రామపంచాయతీ సిబ్బంది వారం రోజులుగా రహదారికి ఇరువైపులా 50 ఫీట్ల లో వెలిసిన ఫ్లెక్సీలు,బోర్డులను తొలగించాలని ప్రచారం చేశారు.సోమవారం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన పలు బోర్డులను తొలగించినట్లు పంచాయతీ కార్యదర్శి నరసయ్య తెలిపారు.నిబంధనలు అతిక్రమించి రూ.5 వేలు జరిమానా విధిస్తామని వ్యాపారులకు,చిరు వ్యాపార వ్యాపారులకు హెచ్చరించారు.?

## ముస్లింలకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైంది

**- మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్**
**- ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు**





**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ ఏప్రిల్ 8 అక్షరం న్యూస్:** ముస్లింలకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందని నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని 22వ డివిజన్లో గల తాజ్ కుర్సీదా మసీదులో ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని వేముల సాంబయ్య గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్లిం సోదరులతో గత 40 సంవత్సరాలుగా ఒకే ప్రాంతంలో సత్సంబంధాలతో గడుపుతున్నామని ప్రతి రంజాన్ మాసానికి వారితో కలిసి దాదాపు పది సంవత్సరాలుగా ఇఫ్తార్ విందులో పాల్గొనడం జరుగుతుందని ఈ మాసంలో ముస్లింలు పవిత్ర ఉపవాసాలతో పాటు ఐదు పూటల నమాజును ఆలపిస్తూ భక్తిశ్రద్ధలతో అల్లాను ప్రార్థిస్తారని రంజాన్ నెల ఆరంభం నుండి మళ్లీ నెలవంక వచ్చేవరకు భక్తిశ్రద్ధలతో జాగరణలు చేసి నెల రోజున నెలవంక చూశాక రంజాన్ పండుగ పర్వదినాన్ని జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మోల్ సాబ్ సాహెబ్ రాజా, ఎండి అఖిల్ పాషా, ముస్లిం పెద్దలు ఎండి ఆఫీస్, ఎండి ఖలీల్ ,ఎండి జలీల్ ,ఎండి మహబూబ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు వేముల సారంగం గౌడ్, సీనియర్ నాయకులు దండెం రతన్ కుమార్, పట్టణ కార్యదర్శి నాంపల్లి వెంకటేశ్వర్లు , ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు కటారి ఉత్తమ్ కుమార్, 22వ డివిజన్ జనరల్ సెక్రెటరీ తొగరు దేవేందర్, కాంగ్రెస్ నాయకులు జిజుల కార్తీక్ ,దేశి సందీప్ ,రాస మల్ల బాలు, తదితరులు పాల్గొన్నారు

## తాగునీటి సమస్య పరిష్కారం కోసం హెల్ప్ లైన్ ఏర్పాటు..

**- వేసవిలో త్రాగునీటి ఇబ్బంది లేకుండా చూడడమే మున్సిపాలిటీ ద్వేయం..**
**- కమిషనర్ సిహెచ్ వేణు**

**ఖమ్మం/ వైరా ఏప్రిల్ 8 (అక్షరంన్యూస్):** వైరా మున్సిపాలిటీలో వేసవికాలం నేపథ్యంలో త్రాగునీటి సమస్యను అరికట్టేందుకు మున్సిపాలిటీలో ప్రత్యేక హెల్ప్ లైన్ ను ఏర్పాటు చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ వేణు తెలిపారు? సోమవారం మున్సిపాలిటీలో ప్రత్యేక త్రాగునీటి హెల్ప్ లైన్ కౌంటర్ ను ఆయన ప్రారంభించారు హెల్ప్ లైన్ నెంబర్ 9666926606,9705280213, 8008491683 నెంబర్ లకు ఫోన్ చేయలి అన్నారు ? ఈ సందర్భంగా కమీషనర్ వేణు మాట్లాడుతు మున్సిపాలిటీలో ఏ ప్రాంతంలో అయినా త్రాగునీటి సమస్య ఏర్పడి ఉంటే ప్రజలు తక్షణమే త్రాగునీటి హెల్ప్ లైన్ నెంబర్లకు ఫోన్ చేసి సమస్యను వివరించాలని తెలిపారు, అదే విధంగా నిత్యం మున్సిపాలిటీలో త్రాగునీటి సమస్య పరిష్కరించేందుకు ఎలాంటి ఎద్దడి రాకుండా ఉండేవిధంగా ఇద్దరును ప్రత్యేకంగా నియమించడం జరిగిందని ఆ ఇద్దరు వ్యక్తులు నిత్యం వార్డులలో పర్యటిస్తూ ఉంటారని ప్రజలు నీటి సమస్యను త్రాగునీటి ఇబ్బంది కలిగిన ప్రాంతాన్ని వెంటనే మున్సిపాలిటీ దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ముందస్తుగా



వైరా మున్సిపాలిటీలో త్రాగునీటి హెల్ప్ లైన్ కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా త్రాగునీరు అందించేందుకు కృషి చేయటమే వైరా మున్సిపాలిటీ ద్యేయం అని కమిషనర్ సిహెచ్ వేణు తెలిపారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





**జ్యోతి నగర్ ఏప్రిల్ 8 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** లిరామగుండం ఎన్టిపిసి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అసిఫ్ పాషా ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం మస్జీద్ ఏ జబల్ లో జరిగిన ఇఫ్తార్ విందులో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూలి నిత్యం ఆ అల్లాహ్ స్మరణతో రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉంటున్న ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, కాంగ్రెస్ పార్టీ హయంలోని ముస్లింలకు ఆరు 6% రిజర్వేషన్లు కల్పించి నిరుపేద ముస్లింల కుటుంబంలో వెలుగులు నింపామని, కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముస్లింలకు 12% రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేస్తామని, అదేవిధంగా రానున్న లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గారి చేతి గుర్తుకు ఓటేసి, భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలతో పాటు మసీదు కమిటీ సభ్యులు మరియు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు ఉన్నారు.

## వైరాలో ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా పంపిణీ..

**ఖమ్మం/ వైరా ఏప్రిల్ 8 (అక్షరంన్యూస్):** వైరా మున్సిపాలిటీ పరిధిలో రంజాన్ పండుగ జరుపుకోలేని నిరుపేద కుటుంబాలు ఆనందోత్సవాల మధ్య రంజాన్ పండుగ జరుపుకోవాలనే లక్ష్యంతో వైరా మున్సిపాలిటీ పరిధి లోని హాజ్రత్ అలి ఇబ్నే అబీ తాలిబ్ మసీదుకి సంభందించిన అల్ ఫలాహ్ యూత్ కమిటీ సభ్యుల కృషి. దాతల సహకారంతో విరాళాలు సేకరించి మున్సిపాలిటీ పరిధి లోని సుమారు 45 నిరుపేద కుటుంబాలను గుర్తించి అల్ ఫలాహ్ యూత్ కమిటీ అధ్యక్షుడు షేక్. మొహమ్మద్ రిజ్వాన్ ఆధ్వర్యంలో ఒక్కో నిరుపేద కుటుంబానికి 15 కేజీల బియ్యం, ఏడు రకాల నిత్యవసర వస్తువులతో పాటు కొంత నగదును రంజాన్ తోఫా కింద పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ అధ్యక్షుడు షేక్ మీరా, వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ మీరా సాహెబ్, యూత్ కమిటీ ఉపాధ్యక్షుడు షేక్ ఖలీల్, యూత్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ రహీం ఖురేషి, సెక్రటరీ పఠాన్ యాకుబ్ జానీ, ట్రెజరరీలు షేక్ సలీం, షేక్ నయీం, యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609